




# విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 22-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 341 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### ఆకలి, అవినీతి, అక్రమాలకు తావులేని దేశాన్ని మనం

# నిర్మించుకోవాలి

- నేను రాజకీయంగా పెరిగింది ఇక్కడే
- తెలుగు రాష్ట్రాలకు సహకరిస్తూనే ఉంటా
- సాంప్రదాయాలకు పట్టుగొమ్మ తెలంగాణ
- ఇక్కడి బిర్యానీ, హలీంలకు ప్రపంచ ప్రఖ్యాతి
- పౌరసన్మాన సభలో ఉపరాష్ట్రపతి వెంకయ్య



**అందరికీ ఆత్మీయులు**



వెంకయ్యనాయుడు తెలుగు ప్రజలకు ఆత్మీయులు. ఆయన సమాజం కోసం ఎంతో తరువాయి 2లో

**ఉషాపతి ఉపరాష్ట్రపతి**



మనవాళ్లలో ఒకరైన వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి అయ్యారు. ఉషాపతిగానే ఉంటా.. తరువాయి 2లో

**నేటి తరానికి ఆదర్శ నాయకుడు**



చాలామంది అనేక పదవులు అనుభవిస్తారు కానీ.. వెంకయ్య నాయుడిలా పదవికి వన్నె తరువాయి 2లో

హైదరాబాద్: తెలంగాణ నేల సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఆయనకు పౌరసన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. సన్మానం తర్వాత విందు ఏర్పాటు చేసినట్లు కేసీఆర్ చెప్పారు. కానీ ఆయన ప్రసంగం విన్నాక కడుపు నిండిపోయింది. తెలంగాణతో నాకు విడదీయలేని అనుబంధం ఉంది. నేను రాజకీయంగా పెరిగింది.. ఎదిగింది.. ఒదిగింది తెలంగాణలోనే. హైదరాబాద్ బిర్యానీ, హలీం ప్రపంచ తరువాయి 2లో

# టీడీపీ బెదిరింపులకు భయపడొద్దు

### బాబు అబద్ధాలకోరు .. వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి

నంద్యాల్ల: తెలుగుదేశం పార్టీ బెదిరింపులకు నంద్యాల వాసులు భయపడాల్సిన అవసరం లేదని వైఎస్సార్ సీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరి రోజు గాంధీ చౌక్‌లో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన రోడ్ షోలో శిల్పా మోహన్ రెడ్డి ప్రసంగించారు.

చంద్రబాబు ఇళ్లు కట్టిస్తామన్న మాట పచ్చి అబద్ధమని ఈ సందర్భంగా శిల్పా తెలిపారు. భూమా నాగిరెడ్డి బతికున్న సమయంలో పదివేల ఇండ్లు ఫ్రీగా కట్టిస్తామని తరువాయి 2లో



# దేశరక్షణలో భాగస్వాములుకండి

- ఆర్మీరిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనండి
- జిల్లా యువతకు ఉచిత శిక్షణనిస్తాం
- జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాఖపట్నం: విజయనగరంలో వచ్చే అక్టోబర్ నెల 6వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొను అభ్యర్థులను ప్రోత్సహించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ విశాఖ జిల్లాకు చెందిన అభ్యర్థులకు శరీర ధారుఢ్య, రాత పరీక్ష కొరకు ఉచితంగా శిక్షణ ఇస్తోందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మీ ర్యాలీలో పాల్గొనుటకు ఉచిత శిక్షణ పొందగోరు అనకాపల్లి డివిజన్‌కు చెందిన అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ ఉదయం 9 గంటలకు అనకాపల్లి మునిసిపల్ స్టేడియంకు, నర్సీపట్నం డివిజన్‌కు చెందిన అన్ని మండలాల అభ్యర్థులు, పాడేరు డివిజన్‌లోని కొయ్యూరు, చింతపల్లి, జి.కె. వీధి, జి. మాడుగుల మండలాలకు చెందిన అభ్యర్థులు సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 9 గంటలకు నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకును, విశాఖపట్నం డివిజన్‌లోని అన్ని మండలాల అభ్యర్థులు మరియు పాడేరు డివిజన్‌లోని అన్ని మండలాల అభ్యర్థులు మరియు పాడేరు డివిజన్‌కు చెందిన పాడేరు, అరుకు, అనంతగిరి, హుకుంపేట, డుంబ్రిగుడ, తరువాయి 2లో

### జనపథాలకు

# తరలివెళ్దాం

### ఈవారం నుండే ప్రారంభిద్దాం
### ప్రజలేముందు
### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి
### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాఖపట్నం: ప్రజలే ముందు - ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని, ఈ వారం నుండే జనపథాలకు (పల్లెలకు) తరలి వెళ్లి రాత్రి బస చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ జిల్లా అధికారులను కోరారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమానికి హాజరైన అధికారులనుద్దేశించి పై విధంగా తెలిపారు.

గురువారం మధ్యాహ్నం నుండే గ్రామాలకు వెళ్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ప్రతీ క్షేత్రాధికారి, మండల నోడల్ అధికారి క్రమం తప్పకుండా గ్రామాలలో పర్యటించి రాత్రి బస చేయాలన్నారు.

ప్రతీ వారం ఒక గ్రామ పంచాయితీలో బసచేసి ఆ పంచాయితీ పరిధిలోని గ్రామాలలో కాలినడకన తిరిగి అభివృద్ధి పనుల పురోగతిని, గ్రామంలో నెలకొన్న సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించుకోవాలన్నారు. ఆనాడే క్షేత్రస్థాయి సమస్యలపై అవగాహ కల్గుతుందన్నారు. ంచాయితీ, పాఠశాల, వసతి గృహాలు, ఆసుపత్రి వంటి వాటిని తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆనాడే ప్రభుత్వ ఉద్దేశ్యం నెరవేరుతుందన్నారు.

ప్రతీ అధికారి ఈ కార్యక్రమానికి చిత్తశుద్ధితో నెరవేర్చాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### దేశాన్ని అగ్రభాగాన

# నిలపడమే మోదీ లక్ష్యం

### కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ



హైదరాబాద్: భారతదేశాన్ని 2022 నాటికి ప్రపంచంలోనే అగ్రభాగాన నిలపాలన్నదే ప్రధాని మోదీ సంకల్పమని కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. దేశంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించే దిశగా కేంద్రం చర్యలు చేపడుతోందని తెలిపారు. చైనా, పాకిస్థాన్ కలిసి దేశంలో చిచ్చు పెట్టాలని కుట్రపన్నుతున్నాయని ఆరోపించారు. దేశాన్ని ఉగ్రవాద రహితంగా తీర్చిదిద్దేందుకు కేంద్రం నడుం బిగిస్తోందని దత్తాత్రేయ స్పష్టం చేశారు. 75వ క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈఎస్ఐసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తరువాయి 2లో

# మళ్లీ డ్రామాలు మొదలుపెట్టింది

కాకినాడ: తెలుగుదేశం పార్టీ మళ్లీ డ్రామాలు మొదలుపెట్టిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మండి పడ్డారు. ఆయన సోమవారమిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాకినాడలో బీజేపీతో పొత్తట.. నంద్యాలలో మాత్రం బీజేపీ జెండా లేకుండా ప్రచారమట. టీడీపీకి తరువాయి 2లో



# పంతం నెగ్గించుకున్న పన్నీర్

- తమిళనాడు ఉపముఖ్యమంత్రిగా పన్నీర్ సెల్వం
- సాంస్కృతిక శాఖ మంత్రిగా పాండ్యరాజన్
- త్వరలోనే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ
- చిన్నమ్మ భవితవ్యంపై నిర్ణయం!

చెన్నై: తమిళనాడు ఉప ముఖ్య మంత్రిగా ఓ పన్నీర్ సెల్వం ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు ప్రమాణ స్వీకారం తరువాయి 2లో









### టేకిట్ ఈజీ




ఈ పార్టీ సానుభూతి పరుడిని అనుకో...
బెట్టింగ్ గెలవడానికి ఆ పార్టీ గెలవాలనుకుంటున్నా !

# డోక్లాం సమస్యకు త్వరలోనే తెర



న్యూఢిల్లీ: చైనా, భారత్ మధ్య కొద్దిరోజులుగా కొనసాగుతున్న డోక్లాం ప్రతిష్ఠంభనకు త్వరలోనే తెరపడనుందని కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారంనాడు అన్నారు. భారతదేశం శాంతినే కానీ ఎలాంటి ఘర్షణకు కోరుకోవడం లేదన్నారు. ఆ కారణం వల్లే సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇండో టిబెటెన్ బోర్డర్ ఫోర్స్ (ఐటీబీపీ) నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ, పొరుగుదేశాలన్నింటికీ తాను ఒకటే చెప్పదలచుకున్నానని, ఇండియా శాంతినే కానీ ఎలాంటి ఘర్షణను కోరుకోవడం లేదని అన్నారు. చైనా కూడా తన వంతుగా సానుకూల వైఖరి ప్రదర్శించి సమస్యకు పరిష్కారానికి కనుగొంటుందని ఆశిస్తున్నట్టు రాజ్‌నాథ్ చెప్పారు. జీవితంలో ఎవరైనా సరే మిత్రులను మార్చగలరు కానీ పొరుగువారిని మార్చలేరనీ, అందువల్ల పొరుగువారితో సత్సంబంధాలు కలిగి ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. మోదీ సైతం ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు పొరుగుదేశాలకు ఆహ్వానం పలికారని, ఇది కేవలం చేతులు కలపడం కాదని, పొరుగుదేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కోరుకుంటున్న సందేశం ఇందులో ఉందని రాజ్‌నాథ్ చెప్పారు. ఐటీబీపీ జవాన్ల పోరాటపటిమ, చిత్తశుద్ధిని ఆయన ప్రశంసించారు. లడఖ్‌లో ఇటీవల తాను పర్యటించినప్పుడు అతి శీతల వాతావరణంలోనూ వారి కార్యదక్షత తనను ముగ్ధుడ్ని చేసిందని అన్నారు. జవాన్లను చూసినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఇండియాపై దాడికి సాహసించ లేదనే నిశ్చితాభిప్రాయానికి తాను వచ్చినట్టు రాజ్‌నాథ్ చెప్పారు.

# రిక్షా తొక్కుతూ కాపులు నిరసన



ఆలమూరు : కాపులను బి.సి.లలో చేర్చాలనే హామీని చంద్రబాబునాయుడు నెరవేర్చాలని మండల కేంద్రం ఆలమూరులో శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం మండలాధ్యక్షులు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో అనేక రూపాలలో కొనసాగుతున్న నిరసన కార్యక్రమంలో సోమవారం పలువురు కాపు నాయకులు రిక్షా తొక్కుతూ నిరసన తెలియజేసారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు మద్ధతు తెలుపుతూ చంద్రబాబు నాయుడు కాపులకు ఇస్తానన్న హామీలు వెంటనే అమలు చేయాలని, కాపులను బి.సి. కేటగిరిలో చేర్చాలని, కాపు కార్పోరేషన్ లోన్స్ సంవత్సరానికి ఇస్తానన్న వెయ్యికోట్లు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు చల్లా సత్య నారాయణ (నానాజీ), కార్యదర్శి ఎలుగుబంట్ల సాయిబాబు, చల్లా భూషణం, పురుషోత్తం వీర్రాజు, కోలా నాని, పేరాబత్తుతల భాస్కరరావు, గంధం చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప సర్పంచ్ యాళ్ల సురేష్ జన్మదిన వేడుకలు



పాయకరావుపేట:- విశాఖ జిల్లా పాయకరావు పేట పంచాయితి ఉప సర్పంచ్ , టిడిపి యువ నాయకు డు యాళ్ళ సురేష్ (చిన్ని)జన్మదిన వేడుకలను పట్టణ వ్యాప్తంగా ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక పంచాయితి ఆవరణలో నిర్వహించి న కార్యక్రమంలో యాళ్ళ సురేష్ కేక్ కట్ చేసారు. అనంతరం పంచాయితి కార్యదర్శి లవరాజుతో పాటు పలువురు వార్డు సభ్యులు, పంచాయితి సిబ్బంది సురేష్‌కు పూలమాలలు, పుష్ప గుచ్చాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన సహచర వార్డు సభ్యులు, పంచాయితి సిబ్బంది తనకు అన్ని విధాల సహకరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో తోడ్పాటునందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజే స్తున్నానన్నారు.

అలాగే సురేష్ జన్మదినం సందర్భంగా స్థానిక కంటోన్మెంట్ ఏరియా, దుర్గా కాలనీలో అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో యాళ్ళ సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నిరుపేద వృద్ధులకు చీరలు,పంచెలు పంపిణీ చేసి, మిఠాయిలు పంచారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ పాయకరావుపేట ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలను తన జీవితంలో ఎన్నటికీ మరువజాలనన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను అండగా వుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నారపురెడ్డి పద్మావతి, దేవాదుల మంగాదేవి, అల్లు అప్పారావు, చిట్టిమూరి రామారావు, పెంకే శ్రీను, మలిపెద్ది వెంకటరమణ,శివలంక నాగమల్లి, చిరుకూరి పేర్రాజు, తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 31వ తేదీన సత్యదేవుని హుండీల లెక్కింపు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి హుండీల లెక్కింపు ఈ నెల 31వ తేదీన ఉదయం 7-30ని.లకు తెరచుటకు గాను సదరు సొమ్మును బ్యాంకులో జమచేయుటకు కార్యనిర్వాహణాధికారి ఉత్తర్వులు మేరకు నిర్ణయించడమైనది. కావున భక్తులకు, గ్రామస్థులకు తెలియజేయుడమైనది.

## కనకదుర్గమ్మ ఆలయంలో ఘనంగా లలితా సహస్ర హోమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తొలి పాంచాల వద్ద ఉన్న కనకదుర్గమ్మ వారి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని లలితా సహస్ర హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు విఘ్నేశ్వరుని పూజా పుణ్యవచనం అమ్మవారికి మూల మంత్ర జపములు నిర్వహించి అనంతరం సుగంధ ద్రవ్యములను హోమ గుండంలో వేసారు.అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ఈరంకి జగన్నాధరావు, ఆలయ అధికారులు,భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నోలో పీజీ డిప్లమో కోర్సులలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

విశాఖపట్నంః ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) పీజీ డిప్లమో కోర్సులకు ప్రవేశాల దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 28వ పొడిగిస్తున్నట్లు ఇగ్నో ప్రాంతీయ సంచాల కులు రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్స్ పీజీ డిప్లమో, డిప్లమో ప్రోగ్రామ్స్‌లో ప్రవేశానికి ఆసక్తిగల అభ్యర్థులు ఆ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న అభ్యర్థులు విశాఖ ప్రాంతీయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు రాయితీలు గలవని పేర్కొన్నారు.

బిఎ., బికాం., బిఎస్సీ, బిటిఎస్, బిఎస్‌డబ్ల్యు కోర్సుల్లో చేరే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు రాయితీ ఉందని తెలిపారు మరిన్ని వివరాలకు ఉషోదయ జంక్షన్‌లోగల ప్రాంతీయ కార్యాలయ పని వేళలలో సంప్రదించగలరు. వివరములకు ఫోన్ నెం. 0891-2511200/ 300/ 400. సెల్ నెం. 8499084428ను సంప్రదించగలరు.

## ఋణ లబ్ధిదారుల ఎంపిక

ఆలమూరు : ఎస్.సి., ఎస్.టి., బి.సి., కాపు మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా ఋణాలు పొందుటకు దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు సోమవారం స్థానిక పంచాయితీ కార్యాలయం వద్దగల కళ్యాణమండపంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెనికేరు, గుమ్మిలేరు, మోదుకూరు, ఆలమూరు గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఆలమూరు ఇండియన్ బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు చేసారు. ఈ ఇంటర్వ్యూలలో ఆయా గ్రామాల నుండి ఒ.సి. కార్పోరేషన్‌కు 70మంది, బి.సి. కార్పోరేషన్‌కు 40మంది, ఎస్.సి.,ఎస్.టి. కార్పోరేషన్‌లకు 13 మంది హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి కాశీవిశ్వనాథ్, జెడ్‌పిటిసి దండంగి మమత రామారావు, వైస్‌ఎంపిపి గుత్తుల శ్రీనివాసు, ఎంపిటిసి అనుసూరి నాగరత్నం, సెలక్షన్ కమిటీ సభ్యులు సిద్దిరెడ్డి పెద్దకాపు, వంటిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి




గాజువాక: అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 16వ తేదీన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభమైన అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్ర వ్యాప్త చైతన్య యాత్ర సోమవారం గాజువాకకు చేరుకుంది. ఈ యాత్ర సభ్యులకు జిల్లా సి.పి.ఐ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నేతలు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, అగ్రిగోల్డ్ బాధితులు పాల్పడుతున్న ఆత్మహత్యలను ప్రభుత్వం తక్షణమే అపాలని డిమాండ్ చేసారు. 20సం.లాభాల్లో నడిచిన అగ్రిగోల్డ్ సంస్థ ఆకర్షణీయమైన పథకాలను తయారుచేసి పేద, మద్యతరగతి ప్రజలకు అధిక లాభాలను ఆశ చూపి కొన్ని వేల కోట్ల రూపాయలను వసూలు చేసారు. యాజమాన్యం ఉన్నతాధికారులు డైరెక్టర్లు కొంతమంది రాజకీయనాయకులతో కుమ్మక్కై కోట్ల రూపాయాలను దోచుకొని నిరుద్యోగులైన, చిరుద్యోగులైన ఏజెంట్లను ఖాతాదారులను నిట్టనిలువున ముంచేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చాక రాజధాని అగ్రిగోల్డ్‌కు సంబంధించిన విలువైన భూముల మద్య రాజధాని రావడం వలన అధికార పార్టీ ముఖ్య నాయకుల ప్రోత్భలంతో లాభాలలో ఉన్న కంపెనీ ని బెదిరించి దౌర్జన్యంగా కొంతమంది నాయకులు తమ అనుచరుల పేరుమీద బదలాయించుకొని, వారి స్వాధీనంలో ఉంచుకుని ఖాతాదారులకు అన్యాయం చేసారని ఆరోపించారు. ఇప్పటివరకు మరణించిన బాధితులకు రూ. 1180కోట్లు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేసారు. అగ్రిగోల్డ్ సంఘటన జరిగి మూడు సం. కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారదిశగా ముందుకు రావడంలేదని అవేదనలను వ్యక్తం చేసారు. అగ్రిగోల్డ్ కష్టమర్లు, ఏజెంట్స్ సమస్యల తీవ్రతను రాష్ట్రప్రభుత్వానికి తెలియజేసేందుకు ఇచ్ఛాపురం నుంచి అనంత పురం వరకు చైతన్య యాత్ర సాగుతుందని చైతన్య ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అగ్రిగోల్డ్ బాధితులు, సి.పి.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జవాబుదారీ తనం లేని ప్రజావాణి

## - మండల స్థాయి అధికారులే గైర్హాజరు - పరిష్కారం కాని అర్జీలు

ఆలమూరు : ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణీలో ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడం ద్వారా అర్జీలు అందజేస్తున్నారు. అయితే అర్జీదారులకు వాటిపై జవాబుదారీతనం లేకుండా పోవడంతో ఎందుకు ఈ ప్రజావాణీలు అని పలు మండలాలలో ప్రజలు విమర్శిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌గా కార్తికేయ మిశ్రా వచ్చిన తరువాత ప్రజలు ప్రజావాణీకి వచ్చి తమ సమస్యలను వివరిస్తూ అర్జీలు యిచ్చిన వెంటనే ఆయాశాఖ అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో అవి ఎప్పుడు పరిష్కరించబడేది తెలియజేస్తూ అర్జీకి తగిన రశీదును అర్జీదారుడుకి ఇవ్వాలని, ప్రజావాణికి వచ్చే అర్జీలకు అధికారులందరూ తగిన ప్రాధాన్యతను యిచ్చి అర్జీదారులకు జవాబుదారీతనం ఇవ్వాలని ఆదేశాలిచ్చారు. అయితే ప్రజావాణిలో మండల స్థాయి అధికారులే హాజరుకాకపోవడం, దానికి ఆయా శాఖల అధికారులు అనేక కారణాలు చూపెడుతున్నారు. స్థానికంగా అందుబాటులో వున్న అధికారులు నల్గురో, ఐదుగురో హాజరవుతుండగా పలుశాఖల నుండి క్రింద స్థాయి సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని అయ్యిందనిపిస్తున్నారు. మండల పరిధిలోని మారుమూల గ్రామాల నుండి వ్యయప్రయాసలతో మండల కేంద్రానికి వచ్చి తమ సమస్యలను ప్రజావాణీకి వినిపించి అక్కడ వున్న అధికారులకు అర్జీలు అందజేస్తున్నారు. అయితే అర్జీని చూస్తాములే అనటం తప్ప పరిష్కారం కావటంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు అర్జీదారులు అయితే సమస్య పరిష్కారం అవుతుందనే ఆశతో 4,5 పర్యాయాలు ప్రజావాణీకి కాళ్లు అరిగేలా తిరిగినా ప్రయోజనం వుండకపోవడంతో ఎందుకు ఈ ప్రజావాణీ అని అక్కడ వున్న అధికారులు వద్ద పలువురు ధ్వజమెత్తుతున్నారు.

ఈ క్రమంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి ప్రధానమైన మండల స్థాయి అధికారులు కె. పద్మావతి, కాకినాడ కార్పోరేషన్ ఎన్నికల విధులలో వుండటం వలన, అలాగే ఎంపిడిఓ నాతి బుజ్జి పలు కార్పోరేషన్‌ల ఋణాల లబ్దిదారుల ఎంపిక కార్యక్రమానికి హాజరు కాలేదు. వారి తరపున ఆర్.ఐ. సయ్యద్ హుస్సేన్, మండల పరిషత్ పర్యవేక్షకుడు టి.వి. సురేంద్రరెడ్డి హాజరుకాగా ఎంఈఓ ఐ.రాజేశ్వరరావు, హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, తదితర అధికారులు మాత్రమే హాజరుకాగా అర్జీలు మాత్రం మండల పరిధి పలుగ్రామాల నుండి 5 వృద్ధాప్య పెన్షన్లు కోరుతూ చొప్పెల్ల నుండి 35 కేజీలు బియ్యం కొరకు-1, జొన్నాడ నుండి పంటపొలాలలో పందులు తిరగడంపై -1, ఆలమూరు -పెనికేరు రోడ్డులో పంటకాలువపై వంతెన నిర్మించాలని-1, మొత్తంగా 8 అర్జీలు వచ్చాయి.

మొదటి పేజీ తరువాయి

## అందరికీ ఆత్మీయులు

పాటుపడ్డారు. పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా దేశంలో అందరికీ ఇళ్ల కోసం కృషిచేశారు. సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఆయన ఉపరాష్ట్రపతి కావడం తెలుగు వారందరికీ గర్వకారణం. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన రాజకీయ నేత.

## ఉషాపతి ఉపరాష్ట్రపతి

ఉపరాష్ట్రపతిగా ఉండనని వెంకయ్య చెప్పారు. ఇవాళ ఉపరాష్ట్రపతిగా.. ఉషాపతిగా ఉన్నారు. ఇటీవల వెంకయ్యతో చేసిన విందు గొప్ప అనుభూతి. రాజ్యసభ ఛైర్మన్‌గా సభను సమర్థంగా నిర్వహిస్తారని నమ్ముతున్నా.

## నేటి తరానికి ఆదర్శ నాయకుడు

తెచ్చే నేతలు కొందరే ఉంటారు. జాతీయస్థాయికి ఎదిగినా మూలాలు మరిచిపోని మనిషి ఆయన. నిన్నటి వరకు మనలో ఒకరిగా ఉన్న వెంకయ్యనాయుడు ఈరోజు ఉపరాష్ట్రపతి కావడం గర్వకారణంగా ఉంది. రాజకీయాల్లో ఉన్నతస్థాయికి ఎలా చేరాలో ఆయన్ని చూసి నేర్చుకోవచ్చు. కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు ఉపరాష్ట్రపతి కావడం సామాన్య విషయం కాదు. నేటితరం రాజకీయ నేతలకు ఆయన ఆదర్శం.

## ఆకలి, అవినీతి, అక్రమాలకు తావులేని దేశాన్ని మనం నిర్మించుకోవాలి

పొందాయి. ప్రపంచ అభివృద్ధి పటంలో హైదరాబాద్ ప్రత్యేకస్థానం సంపాదించుకుంది. రాష్ట్రం విడిపోయింది ఎవరిపైనో కోపంతో కాదు. ఎవరి ప్రాంతాన్ని వారే పాలించుకుని అభివృద్ధి చెందాలన్న కాంక్షే రాష్ట్ర విభజనకు దారితీసింది. రాష్ట్రాలు విడిపోయినా ప్రపంచం దృష్టిలో తెలుగువారంతా ఒక్కటే. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకరికొకరు సహకరించుకుని అభివృద్ధిలో పోటీపడాలి అని ఆకాంక్షించారు. తెలుగుభాషలో గ్రామరే కాదు.. గ్లామర్ కూడా ఉంది. అంటువ్యాధిలా మారిన ఇంగ్లీష్‌ను వదిలిచే బాధ్యతను రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీసుకోవాలి. కన్నతల్లిని, మాతృభాషను, మాతృదేశాన్ని పట్టించుకోని వాడు మనిషే కాదు. ఆంగ్లానికి నేను వ్యతిరేకం కాదు.. తెలుగు భాషాభిమానిని. రాజకీయంగా ఎదిగిన హైదరాబాద్ నుంచే నా అధికారిక పర్యటనను ప్రారంభించాలని అనుకున్నా. ఆకలి లేని, అవినీతి, అక్రమాలకు తావులేని దేశాన్ని మనం నిర్మించుకోవాలి. అభివృద్ధిలో అందరికీ భాగస్వామ్యం కల్పించాలి. రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తూనే ఉంటా. ప్రజలతో మమేకమై ఎదిగిన నాకు ఉపరాష్ట్రపతి ప్రొటోకాల్ కొత్తగా ఉంది. దానికి క్రమంగా అలవాటు పడుతున్నాం. అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

### ఘనంగా పౌర సన్మానం

ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో పౌరసన్మానం ఘనంగా నిర్వహించారు. ఉపరాష్ట్రపతి పదవి చేపట్టిన తర్వాత తొలిసారి హైదరాబాద్‌కు వచ్చిన ఆయనకు బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజ్‌భవన్‌లో ఆయనకు పౌరసన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు వెంకయ్యనాయుడితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## దేశాన్ని అగ్రభాగాన నిలపడమే మోదీ లక్ష్యం

పెద్దయెత్తున తిరంగా యాత్ర నిర్వహించారు. ఎల్బీ స్టేడియం ఎదుట గల బాబూజగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం దత్తాత్రేయ ఈ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర ఎల్బీ స్టేడియం నుంచి ట్యాంక్‌బండ్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మణ్, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో పాటు ఈఎస్ఐసీ మెడికల్ కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్లీ డ్రామాలు మొదలుపెట్టింది

ఒక విధానం కానీ, సిద్ధాంతం కానీ ఉందా?. ఊసరవెల్లి రాజకీయాలను టీడీపీ, బీజేపీ నేతలు మానుకోవాలి.కాపులకు రిజర్వేషన్లపై చంద్రబాబు మాట తప్పారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే ముంద్రగడ పద్మనాభంను నిర్బంధించి అవమానిస్తున్నారు. కాకినాడను స్మార్ట్ సిటీగా ప్రకటిస్తూ కేంద్రం రూ.1900 కోట్లు ఇచ్చింది. కానీ చంద్రబాబు ఖర్చు పెట్టింది రూ.5 కోట్లే. కాకినాడను ఎందుకు అభివృద్ధి చేయలేదని చంద్రబాబును నిలదీయాలి. ఆయన అవినీతి దాహం వల్లే అభివృద్ధి జరగడం లేదు అని ధ్వజమెత్తారు.

## దేశరక్షణలో భాగస్వాములుకండి

పెదబయలు, ముంచింగిపుట్ మండలాలకు చెందిన అభ్యర్థులు సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం 9 గంటలకు విశాఖపట్నం ఇందిరా ప్రియదర్శిని మునిసిపల్ స్టేడియంకు హాజరై ఎంపిక కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత శిక్షణ పొందుటకు జరిగే ఎంపిక కార్యక్రమంలో పాల్గొను అభ్యర్థులు ముందు నుదహరించిన తేదీలలో నేరుగా వయస్సు, విద్యార్హతలు, కుల, నివాస, ఆదాయ, ఆధార్ కార్డ్ ఒరిజినల్స్‌తోపాటు ఒక సెట్ జెరాక్స్ కాపీలు మరియు రెండు లేటెస్ట్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని ఆయా కేంద్రాలలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. విశాఖ జిల్లాకు చెందిన యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని దేశ రక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్‌లో పొందుపరిచిన వివిధ కేటగిరీల ప్రకారం వయస్సు, విద్యార్హతలు, శరీర ధారుఢ్యం, ఇతర ప్రామాణాలను అభ్యర్థులు కలిగి ఉండాలని, అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ నుండి సెప్టెంబర్ 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విధివిధానాలను తెల్పే ప్రచార సామగ్రి మండల కేంద్రాలకు పంపుతున్నట్లు, దరఖాస్తు చేయు విధానం, ఉచిత శిక్షణ ఎంపిక, ఇతర వివరాల కోసం మండల కార్యాలయాల్లో గాని, విశాఖపట్నం సెట్విస్ కార్యాలయంలోగాని, వారి ఫోను నెంలోగాని కార్యాలయపు పని వేళలలో గాని సంప్రదించవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## పంతం నెగ్గించుకున్న పన్నీర్

చేయించారు. తమిళ భాష, సాంస్కృతిక శాఖ మంత్రిగా కె. పాండ్యరాజన్ ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి పళనిస్వామి, అన్నాడీఎంకే సీనియర్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పన్నీర్ సెల్వంకు ఆర్థిక శాఖ కేటాయించారు. ప్రమాణస్వీకారం ముగిసిన తర్వాత గవర్నర్ సమక్షంలో పళనిస్వామి, పన్నీర్ సెల్వం చేతులు కలిపారు. అయితే పన్నీర్ వర్గానికి మూడు మంత్రి పదవులు ఇస్తారని అంతకుముందు వార్తలు వచ్చాయి. త్వరలోనే మంత్రివర్గ పునర్వ్యస్థీకరణ ఉంటుందని వార్తలు వస్తున్నాయి.

కాగా, ప్రభుత్వం, పార్టీలో పదవులు అందుకోవడం ద్వారా పన్నీర్ సెల్వం పంతం నెగ్గినట్టైంది. శశికళను పార్టీ నుంచి బహిష్కరించాలన్న డిమాండ్ ఇంకా నెరవేరలేదు. పార్టీ కార్యవర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని పన్నీర్ సెల్వం చెప్పారు. చిన్నమ్మ భవితవ్యంపై పార్టీ ఎటువంటి వైఖరి అవలంభిస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## టీడీపీ బెదిరింపులకు భయపడొద్దు

చెప్పారని, కానీ ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం డబ్బులు అడుగుతూ ఆ మాట నిలబెట్టుకోలేకపోయిందన్నారు. వైఎస్ జగన్ సీఎం కావటం ఖాయమని, ఆయన అధికారంలోకి రాగానే మూడు సెంట్ల స్థలం, ఉచిత ఇళ్లు మంజూరు చేస్తామని శిల్పా హామీ ఇచ్చారు. ఓట్లు వేయకపోతే రేషన్ కార్డులు తొలగిస్తామని టీడీపీ నేతలు బెదిరిస్తున్నారని, ఒక్క రేషన్ కార్డు పోనివ్వకుండా చూసుకునే బాధ్యత తమదేనని ఆయన తెలిపారు. రౌడీయిజంను అదుపు చేసే చర్యల్లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు, వైఫై సదుపాయం ఇలాంటివన్నీ నెరవేర్చలేదని శిల్పా పేర్కొన్నారు.

అభివృద్ధి అంటే బిల్డింగ్‌లు కూలగొట్టడం, రోడ్లువేయటం కాదని, పరిశ్రమలు, విద్యాలయాలు రావాల్సిన అవసరం ఉందని శిల్పా అభిప్రాయపడ్డారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పట్టణానికి తాగునీటి ఇబ్బంది లేకుండా చూసుకున్నానని, శిల్పా కేబుల్ పేరిట తక్కువ నగదుకే సదుపాయాన్ని కల్పించానని ఆయన పేర్కొన్నారు. మీకు ఆళ్లగడ్డ రాజకీయాలు కావాలో? నంద్యాల రాజకీయాలు కావాలో నిర్ణయించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఓటేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## జపాన్ అంతర్జాతీయ సదస్సుకు గీతం ప్రొఫెసర్

సాగర్‌నగర్ః జపాన్‌లోని క్యోటో నగరంలో ఈ నెల 27వ తేది నుంచి జరగనున్న ''అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్'' ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లో ప్రసంగించాల్సిందిగా గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు ఆహ్వానం అందుకున్నారు. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ మెటీరియల్స్ రీసెర్చ్ సొసైటి మరియు జపాన్ మెటీరియల్స్ రీసెర్చ్ సొసైటి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో నోబెల్ బహుమతి గ్రహీత సుజూకు తో పాటు జరిగే చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.

## డయల్ యువర్ కలెక్టర్‌కు

# 13 ఫోన్‌కాల్స్, 15 ఫిర్యాదులు



విశాఖపట్నం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన డయల్ యువర్ కలెక్టర్‌కు 13 ఫోన్ కాల్స్‌తో 15 ఫిర్యాదులు అందాయి. ఫోన్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ సృజన, డిప్యూటీ కలెక్టర్లు సత్తిబాబు, గోవిందరాజులు సమాధానాలిచ్చారు. ఎక్కువ ఫోన్ కాల్స్‌కు జిల్లా కలెక్టరు సమాచారమిచ్చారు.

నర్సీపట్నం మండలం బలిఘట్టం గ్రామం నుండి శివనారాయణరావు కొన్ని భూములు ఆక్రమణకు గురౌతున్నాయని బలిఘట్టంలో రవీంద్రభారతి పాఠశాలకు రికగ్నిషన్ లేదని విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉందని ఫిర్యాదు చేయగా సంబంధిత అధికారులను, సమస్యను పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విశాఖనగరం, 23వ వార్డు నుండి ఈశ్వరరావు మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని పాదచారులకు ఇబ్బందిగా ఉందని చెప్పగా జివియంసి వారికి తెలియజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. నగరం నుండి 6 ఫిర్యాదులు రాగా, గ్రామీణ ప్రాంతం నుండి 9 ఫిర్యాదులు అందాయి. ఈ డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఛలో విజయవాడకు వేలాదిగా బయలుదేరుతున్న సిఐటియు కార్మికులు

విశాఖపట్నం : అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికుల ఉపాధి భద్రతపై దెబ్బకొట్టే "వర్కు కాంట్రాక్టు" 279జీఓ ను రద్దు చేయాలని మరియు వివక్షత చూపకుండా జివియంసి, విజయవాడ కార్పొరేషన్ల ఉద్యోగులకు కూడా 010 వేతనాలు, హెల్త్ కార్డులు ఇతర పెండింగు సమస్యలు పరిష్కారం కోరుతూ ఏపీ మున్సిపల్ రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా ఛలో విజయవాడ కార్యక్రమానికి సోమవారం పర్మినెంటు మరియు కాంట్రాక్టు అవుట్ సోర్సింగు కార్మికులంతా ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోడానికి వేలాదిగా తరలివెళుతున్నామని జివియంసి ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి పెతకంశెట్టి వెంకటరెడ్డి, జివియంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి టి.నూకరాజు, ఆఫీసు బేరర్లు యు.రాజు, ఎస్.రమణ, నాయుడు, వెంకన్న, ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. దళిత పారిశుధ్య కార్మికుల కడుపులు కొట్టి బడా కాంట్రాక్టర్లకు దోచిపెట్టే 279జీఓ ను రద్దు చెయ్యాలని రాష్ట్ర మున్సిపల్ జెఎసి మరియు జివియంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గత 20నెలలుగా పోరాటాలు చేస్తోంది. అయినా టీడీపీ ప్రభుత్వం 279జీఓను మొండిగా అమలు చేయటానికి టెండర్లను పిలిచింది. కార్మికులను ఏ ఒక్కరినీ తొలగించం అని పైకి అంటున్న ప్రభుత్వం కార్మికుల్ని తగ్గిస్తూ టెండర్ షెడ్యూల్స్‌ను ప్రకటించింది. ఉదా॥ జోన్-IIలో పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లు, సూపర్‌వైజర్లు 930మంది ఉండగా కేవలం 752 మందిని మాత్రమే కేటాయిస్తూ ప్రభుత్వం చీకటి దెబ్బకొట్టి 178మందిని ఇంటికి పంపాలని చూస్తోంది. దీనిపై మాట్లాడకుండా కొన్ని సంఘాలు 279జీఓ ను ఛాలెంజ్ చేయకుండా తమ గుర్తింపు సంఘానికి 30, 581జీఓల ప్రకారం ప్యాకేజీలు ఇమ్మనమని కోర్టువారిని అడగటం అంటే కోర్టుకి ఎందుకు వెళ్లారో ఎవరికైనా ఇట్టే అర్థం అయిపోతుంది. జివియంసిలో జీతాలు మరియు హక్కులు కోసం నిరంతరం పోరాడి సాధించిన సంఘం సిఐటియు ఒక్కటే అన్నది అందరికీ తెలిసిందే. సిఐటియు యూనియన్ సమరశీల పోరాటాలు చేస్తూనే హైకోర్టులో న్యాయపరమైన అవకాశాల్ని కూడా ఉపయోగించుకోడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని వెంకటరెడ్డి అన్నారు.

# రెండేళ్ళకే మూలకు చేరిన పెట్రోల్‌బంక్

## లక్షల్లో ప్రభుత్వ ధనం వృథా



అరకులోయ: అరకు పట్టణ కేంద్రంలో హిందుస్థాన్ పెట్రోలియం శాఖ గిరిజన సహకార సంస్థ సంయుక్తంగా రూ.76లక్షలు వెచ్చించి పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. పెట్రోల్ బంక్ నిర్మాణంలో సంబంధిత అధికారులు పర్యవేక్షణలో పెట్రోల్ నిలువ వుంచే ట్యాంకర్ నాణ్యత లేని కారణంగా పెట్రోల్, డీజిల్ లీక్ అవుతుండడంతో వాహన చోదకులు నిత్యం పెట్రోల్, డీజిల్ కొరకు తరచూ నానా అవస్థలు పడుతున్నారు. ఇది ఇలా వుండగా బంక్ నిర్మాణం, మొదటిలోని పర్యవేక్షణ లోపం కారణంగా పనులను చేపట్టిన గుత్తేదారుడు నిబంధనలకు విరోధంగా బంక్ నిర్మాణం పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవడం వలనే బంకు శాశ్వతంగా వినియోగంలోనికి రావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా జిసిసి హిందూస్థాన్ పెట్రోలియం శాఖ ఏజెన్సీలో నిర్మించిన అనేక చోట్ల ఉన్న పెట్రోల్ బంకులు ఇదే తరమాలో మూత పడడంతో లక్షల్లో ప్రజా ధనం వృథా అవు తుందని విమర్శలు వస్తున్నాయి. అరకులోయలో ఇండియన్ ఆయిల్ బంక్ వుండకపోతే వాహన చోదకులు నానా అవస్థలు పడేవారమన్నారు.

అరకులోయ పర్యాటక కేంద్రం అవడం వల్ల పర్యాటకులతో పాటు పెట్రోల్ కోసం గంటలు తరబడి ఉండవల్సిందేనని అయితే కొన్ని ప్రాంతాలలో బ్లాక్‌లో పెట్రోల్, డీజిల్ దొరుకుతుండడం వల్ల తప్పని పరిస్థితుల్లో కొనుక్కోవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పటికైనా అరకులోయలో మూతపడ్డ జిసిసి పెట్రోల్ బంకును వినియోగంలోనికి తీసుకువచ్చేలా సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## మీ కోసం (ప్రజావాణి 315 దరఖాస్తులు)

విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. మీ కోసం కార్యక్రమానికి 315 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గోవిందరాజులు, సత్తిబాబులు మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ గృహాలు



విశాఖపట్నం : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం గృహాలం దిస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రకటించారు. డయల్ యువర్ ఎమ్మెల్యే 43 వినతులు వచ్చాయి. ప్రభుత్వం అందించిన గృహాల సముదాయాల్లో మెట్లు పాడయ్యాయని, గోడలు భీటలు వారాయని, తిరిగి అదే స్థలంలో కొత్తగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని 22,25,29 వార్డులకు చెందిన పలువురు మహిళలు ఆయనను కోరారు. ప్రభుత్వం ఒక్కసారి గృహాలు మంజూరు చేసిన తర్వాత వాటి నిర్వహణా బాధ్యతను లబ్ధిదారులే చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చా రామురెడ్డి, బొట్టా పరదేశీయాదవ్, ఇరోతీ చినకుమార్, సారిపిల్లి మహేష్, వాసుపల్లి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ డెయిరి పాడిరైతులుకు

# బోనస్ పంపిణీ



పరవాడ : పరవాడ మండలము వెన్నెలపాలెం గ్రామంలో హెరిటేజ్ డెయిరికి పాలు పోస్తున్న పదిహేడుమంది పాడి రైతులుకు సోమవారం పదివేలు నగదు, స్టీలుబిందులు హెరిటేజ్ డైయిరీ మేనేజర్ కూంద్రపుశేషు చేతులు మీదగా అందజేశారు. అన్ని డైయిరిలు కంటే హెరిటెజ్ డైయిరిలో అత్యధిక రేటు ఇస్తున్నామని అన్నారు. అంతేకాకుండా పదివతరగతిలో తొంభై శాతం మార్కులు సాధించిన పిల్లలకు రెండువేలు రూపాయిలు ఇస్తామని చెప్పారు.హెరిటెజ్ ట్రస్టులో సభ్యత్వం వున్న వారు ప్రమాదకరంగా మరణిస్తే రెండులక్షలరూపాయిలు, సాధారణంగా మరణిస్తే ఇరవై ఐదువేలు రూపాయలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డెయిరి ఏజెంట్ రెడ్డి డింబవతి, పాడి రైతులు తదితర్లులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భువనేశ్వరీదేవి

# 84వ ఆదివాసీ మహోత్సవం



భువనేశ్వరీ దేవికి పాలాభిషేకం చేసిన ఎంపీ ముత్తంశెట్టి దంపతులు

సబ్బవరం: మండలంలోని ఆరిపాక పంచాయితీ పరిధిలోని యాతపాలెం గ్రామంలోని మణిపురం బొడ్లబావి చెల్లయ్యమ్మతోట దగ్గర వెలిసిన శ్రీ భువనేశ్వరీదేవి రామఫలం పత్రితో 84వ ఆదివాసీ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనువాసరావు కుటుంబ సభ్యులతో పాటుగా జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవాని, భాస్కర్‌లు, పెందుర్తి ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనువాసరావు మాట్లాడుతూ భువనేశ్వరీ దేవిని దర్శించుకునేవారికి సకల సంపదలు కల్గుతాయని, భక్తిభావం పెంపొందించుకోవాలని ప్రజలను కోరారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. చోడవరం రోడ్డు నుంచి ఆలయం వరకు 40 అడుగుల రహదారి సదుపాయం కోసం ఎంపీ నిధులు నుంచి రూ.25 లక్షలు, సామాజిక భవనం నిర్మించడానికి రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆరిపాక గ్రామ సర్పంచ్ శరగడం అన్నపూర్ణ, విశాఖ డైరీ డైరక్టర్ శరగడం శంకరరావు, ఆర్ఇసిఎస్ ఛైర్మన్ కొటాన అప్పారావు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, గండి దేముడుబాబు, రైల్వే బోర్డు సభ్యులు గవర శ్రీనివాసరావు, బుచ్చిరాజు, దొడ్డి ప్రకాష్, కోరాడ శ్రీనివాసరావు, గవర అప్పారావు, ఎం.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 30న రాందేవ్ బాబా గుణీచీ ఆలయానికి భక్తులు పాదయాత్ర

## 1న తునిలో మహాఉత్సవం



విశాఖపట్నం : తుని బాబా రాందేవ్ గుణిచీ ఆలయానికి ఈనెల 30న భక్తుల పాదయాత్ర ప్రారంభమవుతుందని భక్తులు డిఎస్.అగర్వాల్ కైలాస్‌శర్మ చౌదరీ, సరోపాసింగ్‌లు వెల్లడించారు. 30న ఉదయం టర్నర్ చౌట్రీ నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. 1న రాందేవ్‌బాబా ఆలయం వద్ద ఘనంగా మహా ఉత్సవం నిర్వహిస్తామని, భక్తకోటి తరలిరావాలని కోరారు. బాబా రాందేవ్ ఉత్సవానికి దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారని తెలిపారు. 2న తిరుగుయాత్ర వుంటుందని ఆయన తెలిపారు.

## బాలుర ఆశ్రమ పాఠశాలను పాడేరు ఐటిడిఏ పాజెక్టు అధికారి అకస్మిక తనిఖీ



అనంతగిరి : మండలంలో చిలకలగెడ్డ పంచాయతీ చిలకలగెడ్డ బాలుర ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాల్లో సౌకర్యాల మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రవి సుభాష్ చెప్పారు. శనివారం రాత్రి సమయములో చిలకల గెడ్డ ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహాన్ని ఆయన సందర్శించి తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వసతి గదులు చాలక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు చెప్పడంతో మొత్తం ఎన్ని గదులున్నాయి, ఎంతమంది విద్యార్థులు వున్నారని అడిగి తెలుసుకొని రూపాంతర భవనాలను పరిశీలించి రాత్రి విద్యార్థులు నిద్రించేందుకు ఎంత వ్యయం అవుతుందో నివేదికలు రూపొందించాలని గిరిజన సంక్షేమ అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో గదులు చాలక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే సమీపంలోని వసతి గృహాలకు విద్యార్థులను వారి అభీష్టం మేరకు తరలించాలని ఏపి డబ్ల్యుఓను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై వసతి గృహ నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. టిడబ్ల్యుఓ సూర్యనారాయణ, జేఇ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# మీజిల్స్, రూబెల్లా టీకాలు తప్పని సరిగా వేయించాలి



అచ్యుతాపురం: 9 నెలల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పని సరిగా మీజిల్స్, రూబెల్లా టీకాలు తప్పని సరిగా వేయించాలని ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు అన్నారు. సోమవారం ఎదురువాడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేసిన మీజిల్స్, రూబెల్లా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు. ఒక్క టీకాతోనే తట్టు, రూబెల్లా వంటి వ్యాదులు రాకుండా ఉండటానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. మీజిల్స్, రూబెల్లా టీకాలు మండలంలో గల పిల్లలందరికీ అందేలా చుడాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యాదికారి భీమారావు, ఎమ్ పిడిఒ బలరాముడు, సామాజిక ఆరోగ్య అదికారి పి.సాంబమూర్తి, గ్రామ పెద్దలు గొర్లె రామజోగి, శిరా శ్రీనివాసరావు, కారుకుండి శ్రీను, కిల్లాడి బాబ్జి సిబ్బంది లండా అప్పలకొండ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులు పరిరక్షించి రాబోయే తరానికి మనం ఆస్తిగా ఇవ్వాలి

అనంతగిరి : మండల కేంద్రం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అనంతగిరి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ రామన్ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో మీటింగు జరిగినది.

## గిరిజనులకు

# పోడు పట్టాలివ్వాలి

## కాఫీ రైతుల బకాయిలు చెల్లించాలి



అనంతగిరి : మండలంలో గల 24 పంచాయతీలలో గల ప్రభుత్వ భూములు చిరకాలం నుంచి సాగు చేసుకొని జీవించుచున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే పోడు వ్యవసాయం చేసుకొని జీవించుచున్న రైతులకు పోడుపట్టాలు ఇవ్వాలని మండల డెప్యూటీ తహసీల్దారు మురళీధర్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలో కాఫీ రైతులకు కాఫీ బకాయిలు చాలా వున్నాయని ఎప్పటినుంచో బకాయిలు చెల్లించడంలేదని వెంటనే చెల్లించాలని కోరారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్‌రామన్ ఏపిఓ శ్రీనివాస్, సిపిఎం నాయకులు గంగరాజు మొసియా నాగులు ప్రజలు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు

విశాఖపట్నం : ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ మరియు విలీనాలను విరమించాలని, కార్పొరేట్ బాకీలను రద్దు చేయవద్దని, రాని బాకీల వసూలుకు పార్లమెంటరీ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, ఎఫ్.ఆర్.డి.ఐ బిల్లును ఉపసంహరించాలని, కార్పొరేట్ బాకీల భారాన్ని ఖాతాదార్లపై రద్దువద్దని, పెద్దనోట్లు రద్దు మరియు కొన్ని పథకాలకు అయిన ఖర్చును ప్రభుత్వ బ్యాంకులు ఇవ్వాలని, గ్రాట్యూటీ పెన్షనర్ రిక్రూట్‌మెంట్ మరియు పెద్దనోట్లు రద్దు సబంధమయిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 22న బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు సిపియం విశాఖ జిల్లా కమిటీ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తుంది. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర వహించిన ప్రభుత్వ బ్యాంకుల పరిరక్షణా ఉద్యమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తోంది.

ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకోవటానికి బ్యాంకు అధికారులు, ఉద్యోగులంతా ఐక్యంగా నడుంకట్టడాన్ని సిపియం పార్టీ అభినందిస్తున్నది. దశలవారీగా జాతీయం కాబడిన బ్యాంకులు దేశ వ్యవసాయ, పారిశ్రామిక, సర్వీసు రంగాల అభివృద్ధిలో ఎంతో కీలకపాత్ర పోషించాయి. లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించడంతోపాటు పేద సాదలను ఆదుకున్న చరిత్ర జాతీయ బ్యాంకింగ్ రంగానికి వుంది. సజావుగా నడుస్తున్న బ్యాంకింగ్ రంగాన్ని నేడు కార్పొరేట్ కంపెనీల రానిబాకీల భారంతో నేడు కుదేలవుతున్నది. రుణాలు ఎగ్గొట్టిన కంపెనీల రుణాలను పెట్టుబడిగా మార్చి యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకోవటానికి బ్యాంకులకు అవకాశం ఇవ్వాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సులు చేసింది. ఈ సిఫార్సులను మోడీ ప్రభుత్వం పెడచెవిన పెట్టడం దుర్మార్గం. దేశానికి వెనుముఖ అయిన రైతు పంటల కోసం బ్యాంకుల నుండి రుణం తీసుకుంటే ముక్కిపిండి వసూళ్ళు చేసే ప్రభుత్వం లక్షల కోట్లు రూపాయలు రుణాలు తీసుకొని ఎగ్గొట్టిన కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాడం అత్యంత హేయం. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టానికి సవరణలు చేసి సంబంధిత బ్యాంకుల నిర్ణయంతో సబంధం లేకుండా రాని బాకీలను పరిష్కారం చేసే బాధ్యతను రిజర్వు బ్యాంకుకు కట్టబెట్టింది. ఫలితంగా దివాళాలను ప్రకటించిన కంపెనీలకు రుణాలు రద్దు చేసే ప్రమాదం వుంది. కావున కేంద్ర ప్రభుత్వం ఈ ప్రయత్నాలను విరమించుకోవాలని సిపియం పార్టీ డిమాండ్ చేస్తుంది.

విజయభాను

## సంపాదకీయం

# వరుణుడు 'ముంచేస్తున్నాడు'

భారీ వర్షాలు, వరదలతో ఉత్తరాది రాష్ట్రాలు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే వరుణుడు ముఖం చాటేయడంతో దక్షిణాదిలో, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలు అగమ్యగోచర స్థితిని ఎదుర్కొంటున్నాయి. ఈ నెలారంభంలో వర్షాలు కురియడంతో రైతాంగంలో ఆశలు రేకెత్తాయి. తాము వేసిన పంటలకు ఆ వర్షాలు మేలు చేస్తాయని వారు ఆశ పడ్డారు. కాని దాదాపు 20 రోజులుగా రెండు రాష్ట్రాలలోను వర్షాభావ స్థితి కొనసాగుతోంది. ఈ సీజన్‌లో దీనిని సుదీర్ఘ కాలంగా పరిగణించవచ్చు. వాతావరణ శాఖ నిబంధనల ప్రకారం వర్షానికి మరో వర్షానికి మధ్య 21 రోజులు విరామం ఉంటే పొడి విరామం (డ్రై స్పెల్)గా పరిగణిస్తారు. ఇలా డ్రై స్పెల్స్ అధికంగా ఉంటే కరవు తప్పదు. వర్షాలు లేకపోవడం వల్ల తెలంగాణలో ఐదున్నర లక్షల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పన మీద ఉన్న పంటలు ఎండిపోయే ప్రమాదం ఎదురవుతోంది.

భారీ వర్షాలు, వరదలతో ఉత్తరాది రాష్ట్రాలు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే వరుణుడు ముఖం చాటేయడంతో దక్షిణాదిలో, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలు అగమ్యగోచర స్థితిని ఎదుర్కొంటున్నాయి. ఈ నెలారం భంలో వర్షాలు కురియడంతో రె%తాంగంలో ఆశలు రేకెత్తాయి. తాము వేసిన పంటలకు ఆ వర్షాలు మేలు చేస్తాయని వారు ఆశ పడ్డారు. కాని దాదాపు 20 రోజులుగా రెండు రాష్ట్రాలలోను వర్షాభావ స్థితి కొనసాగుతోంది. ఈ సీజన్‌లో దీనిని సుదీర్ఘ కాలంగా పరిగణించవచ్చు. వాతావరణ శాఖ నిబం దనల ప్రకారం వర్షానికి మరో వర్షానికి మధ్య 21 రోజులు విరామం ఉంటే పొడి విరామం (డ్రై స్పెల్)గా పరిగణిస్తారు. ఇలా డ్రై స్పెల్స్ అధికంగా ఉంటే కరవు తప్పదు. వర్షాలు లేకపోవడం వల్ల తెలంగాణలో ఐదున్నర లక్షల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పన మీద ఉన్న పంటలు ఎండిపోయే ప్రమాదం ఎదురవుతోంది. బంగాళాఖాతంలో నెలకొన్న అల్ప పీడనం ప్రభావంతో వర్షా లు వస్తే తమకు కొంత ఉపశమనం లభిస్తుందని రైతులు ఆశిస్తున్నారు. అయితే, ఈ నెల 23 ప్రాంతంలో కొద్దిగా వర్షాలు పడడంతో రైతాంగం కొంత ఊరట చెందింది. మరొక పంట వైఫల్యాన్ని తాము చవి చూడవలసి వస్తుందేమోనని రైతులు ఆందోళన చెందారు. మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, కందులు, పెసలు, మినుములు, జొన్న వంటి ఖరీఫ్ పంటలు ఎండిపోయే స్థితిలో ఉన్నాయి. ఎక్కువగా మహబూబ్‌నగర్, వరంగల్, నల్లగొండ, ఖమ్మం, మెదక్ జిల్లాల్లో ఇటువంటి దుస్థితి నెలకొన్నదని వ్యవసాయ శాఖ అధికారుల సమాచారం. కొన్ని చోట్ల పంటలు పెరుగుతున్న దశలోను, మరికొన్ని చోట్ల పూత, గింజలు తయారయ్యే దశలోను ఉండగా వర్షాలు వెనుకపట్టు పట్టా యి. స్వల్ప కాలిక పంటలైన పెసలు, మినుములు వంటి పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, జొన్న వంటి తృణ ధాన్యాలు, నూనె గింజ అయిన సోయాబీన్ పంటల విషయంలో ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. అననుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా పంట నష్టాన్ని తప్పించడానికి రైతాంగానికి తగిన చర్యలు సూచించవలసిందిగా జిల్లాల్లోని వ్యవసాయ శాఖ అధికారులను, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలను ఆదేశించి ప్రభుత్వం ఒక మంచి పని చేసింది.

అయితే, ఆగస్టులో వర్షాభావ పరిస్థితిని మినహాయిస్తే ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగానే ఉందనాలి. రె%తుల ఇంత వరకు 35.04 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నారు. ఇంతకు ముందు రెండు సంవత్సరాలలో వరుసగా 32.12 లక్షల హెక్టార్లు, 33.19 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేశారు. అయితే, మామూలుగా సీజన్‌లో పంటలు సాగు చేసే విస్తీర్ణం 43.43 లక్షల హెక్టార్లు ఉంటుంది. మొక్కజొన్న, కందులు, పెసలు, మినుములు, సోయాబీన్ వంటి పంటలను సాగు చేస్తున్నారు.

పత్తి సాగును సాధారణ విస్తీర్ణం దాదాపు 17 లక్షల హెక్టార్ల నుంచి 12.11 లక్షల హెక్టార్లకు తగ్గించాలన్న ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఇది జరిగింది. పత్తి సాగులో వాటిల్లిన నష్టాల కారణంగా ఇటీవలి సంవత్సరాలలో ఎక్కువగా రైతులు ఆత్మహత్యలు చోటు చేసుకున్న దృష్ట్యా పత్తి సాగును తగ్గించడం అనివార్యమైందని అధికారులు చెప్పారు.

పత్తి సాగును 10.64 లక్షల హెక్టార్లకు తగ్గించి, రైతులను సోయాబీన్, పప్పు ధాన్యాలు, మొక్కజొన్న వైపు మళ్లించాలన్నది ప్రభుత్వం ప్లాన్ అయినప్పటికీ ప్రస్తుతం సాగు జరుగుతున్న విస్తీర్ణం దాదాపు ఐదు లక్షల హెక్టార్ల మేరకు తగ్గడం వల్ల ప్రభుత్వ ప్రయత్నాలు కొంత మేర ఫలించాయనవచ్చు. అటు ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. గత నెల రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వర్షాలు లేని కారణంగా పొలాలు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం స్పందించి రైతన్నను ఆదుకునేలా పథకాలు ప్రవేశపెట్టాలని అన్నదాత కోరుతున్నాడు.

# వచ్చే నెల 26 నుంచి దుర్గా పూజలు



కటక్ : దుర్గా పూజలకు జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తుందని, నగర ప్రజలు పూజలు శాంతియుతంగా నిర్వహించుకొని కటక్ గౌరవాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఎన్.సి.మిశ్ర కోరారు. విండ్సర్ ప్యాలెస్‌లో కటక్ మహానగర్ శాంతి కమిటీ ఆధ్వ ర్యంలో దుర్గా పూజలకు సన్నాహక సమావేశం జరిగింది. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కమిటీ కార్యదర్శి బికారి దాస్ మాట్లాడుతూ 35 ఏళ్లుగా నగరంలో ఉత్సవాల శాంతియుత నిర్వహణలో కమిటీ కీలకపాత్ర పోషిస్తోందన్నారు.

రానున్న రోజుల్లో కూడా ఇదే కొనసాగుతుందని తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 26 నుంచి దుర్గాపూజలు ప్రారంభమవుతాయన్నారు. అక్టోబరు ఒకటిన ప్రతిమల నిమజ్జనాలు జరుగుతాయని తెలిపారు. పూజా మండపాల వద్ద పూజలు జరిగే ఐదు రోజులు సాయంత్రం 5 గంటలు నుంచి రాత్రి 12గంటలలోగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కమిటీల పెద్దలకు విన్నవించారు. నిమజ్జనాల్లో లౌడ్ స్పీకర్ల వినియోగం రాత్రి 12 వరకు అనుమతి కల్పించాలని పోలీసు యంత్రాంగానికి విన్నవిస్తామన్నారు. నగరంలో 160 పూజా మండపాల్లో దేవీ ప్రతిమలు ఏర్పాటు చేసి పూజలు జరుపుతారని తెలిపారు. పూజలు జరిగే ఐదు రోజులు నగరంలో 24 గంటలు మంచినీటి సరఫరా కల్పించాలని ప్రజారోగ్యశాఖకు విన్నవిస్తామన్నారు. పూజా మండపాల వద్ద అలంకరణకు వినియోగించే విద్యుత్తుకు రాయితీ కల్పించాలని ఆ విభాగాన్ని కోరుతామన్నారు. పూజలకు ముందు జైకా పనులు నిలిపివేసి, రోడ్ల మరమ్మతులు చేయాలని జిల్లా కలెక్టర్‌కి విన్నవించారు. కార్యక్రమంలో శాంతికమిటీ అధ్యక్షుడు దేవేంద్ర సాహు, శాసనసభ్యులు ప్రభాత్ త్రిపాఠి, ప్రభాత్‌రంజన్ బిశ్వాళ, డీసీపీ అఖిలేశ్వర్ సింగ్, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. 160 పూజా కమిటీల పెద్దలు హాజరయ్యారు.

# 'ఔరా'... అనిపించిన విన్యాసాలు!



చెన్నై : టీవీఎస్ రేసింగ్ టీమ్ ఆధ్వర్యంలో నగరంలోని ఓ షాపింగ్ మాల్‌లో నిర్వహించిన బైక్ విన్యాసాలు అలరించాయి. సంస్థ కొత్త మోడల్ బైక్‌లతో చెన్నై మౌంట్ రోడ్డులోని ఎక్స్‌ప్రెస్ అవెన్యూ ప్రాంగణంలో అయిదు గంటల నిరవధిక స్టంట్ షో నిర్వహించారు. ఇందులో అయిదు బృందాలు పలు విన్యాసాలు ప్రదర్శిం చాయి. అపాచి ప్రో పెర్ఫార్మెన్స్ పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమం సుదీరె నిరవధిక విన్యాస ప్రదర్శనగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కానున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# ఈ ట్రైన్ స్పీడ్ గంటకు 350 కిమీ..



బీజింగ్: గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరు గులు పెట్టే ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైళ్లను చైనా పున: ప్రారంభించనుంది. వచ్చే నెలలో (సెప్టెంబర్) బీజింగ్-షాంగై రూట్‌లో ఈ బుల్లెట్ రైలు ప్రయాణీకులకు చేరువ కానుంది. 1250 కిలో మీటర్లున్న ఈ రూట్‌లో బుల్లెట్ రైలు కేవలం నాలుగు గంటల 30 నిమిషాల్లోనే గమ్యస్థానానికి చేరు కుంటుంది.

చైనా 2008 ఆగస్టులోనే గంటకు 350 కిమీ వేగంతో ప్రయాణించే బుల్లెట్ రైళ్లకు శ్రీకారం చుట్టినా 2011లో వెంజూలో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 40 మంది దుర్మరణం చెందడంతో రైళ్ల వేగాన్ని గంటకు 250-300 కిమీకి తగ్గించింది. చైనాలో 20వేల కిలోమీటర్ల పరిధిలో హైస్పీడ్ రైళ్లు ప్రయాణిస్తుండగా, 2020 నాటికి దీనికి అదనంగా మరో 10,000 కిమీని అందుబాటులోకి తేవాలని యోచిస్తోంది. భారత్‌లో ముంబయి-అహ్మదా బాద్ రూట్‌లో హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్న విషయం విదితమే.

# కిల్లర్ రోబోలతో గేమ్స్ వద్దు



సిడ్నీ: కిల్లర్ రోబోలతో చెలగాటం వద్దని, వాటిని తక్షణమే నిలిపివేసేందుకు చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు, ప్రముఖ టెక్నాలజీ లీడర్లు ఐక్యరాజ్యసమితికి పిలుపు ఇచ్చారు. కృత్రిమ మేథతో ఆయుధ సంపత్తిని అభివ ృద్ధి చేయడం? ఆపాలని, ఒక సారి ఈ తరహా వ్యవస్థకు ఆజ్యం పోస్తే దాన్ని ఆపడం కష్టమని, అది విశ ృంఖలతకు దారితీస్తుందని హెచ్చరించారు. క ృత్రిమ మేథపై జరిగిన అంతర్జాతీయ సదస్సు ఈ మేరకు ఐరాసకు విజ్ఞప్తి చేసింది. యుద్ధంలో రసాయన, బయలాజికల్ ఆయుధాలతో సమానం?గానే వీటిని పరిగణించాలని పేర్కొంది.ఒకసారి కిల్లర్ రోబోట్స్‌ను అభివ ృద్ధి చేస్తే అవి రెప్పపాటులో శత్రుమూకలపై విరుచుకుపడతాయని ఉగ్రవాదుల చేతుల్లోకి ఇవి వెళితే అమాయక ప్రజలపై వారు ప్రయోగిస్తారని ఆందోళన వ్యక్తం చేసింది. కిల్లర్ రోబోల అభివృద్ధిని తక్షణమే నిలిపివేయాలని ఐరాసను కోరుతూ ఈ సదస్సు బహిరంగ లేఖ రాసింది. ఈ తరహా ఆయుధాలతో యుద్ధంలో పోరాడటానికి అనుమతించడం అత్యంత ప్రమాదకరమని, ప్రపంచాన్ని అస్థిరపరిచేందుకు ఇది దోహదం చేస్తుందని పేర్కొంది.

## కవి సమయం

# 'నిర్భయ'

ఉర, ఉర, ఉర అయ్యాడు
ఉరికి బలియైయ్యాడు
ఉసురు పోసుకున్నడు
నా ప్రాణం తిన్నడు
ప్రేమించానంటూ; అడ్డదారి కాసాడు
తిరిగి ప్రేమించలేదు నేనంటేను
యాసిడ్ దాడులు చేశాడు
నా ప్రాణము గాలిలో కల్పాడు
ఎం కీర్తి పొందాడు
ఆ, దుర్మాగుడు - కామాంధుడు ...॥ఉర॥
ఆ, దుర్మాగులు - కామాంధులకు
ఉరి తీసినా! తప్ప లేదంటాను
నేను వినలేకపోయినా!... కనలేకపోయినా!
నా ఆత్మకి శాంతి చెందాలంటే;
ఉరి తీయ్యి వల్సిందే అంటాను ...॥ఉర॥
భావితరాలకు ఇలాంటి వాళ్లు
తారాస పడకూడదంటే;
ఉరియె మార్గం
నిర్భయంగా ఆడపిల్ల అర్ధరాత్రి
క్షేమముగా ఇంటికి చేరిన నాడే!
స్త్రీకి నిజమైన స్వతంత్రం వచ్చిందనుకో!
ప్రేమ విలువ తెల్సిన వారేవరైనా!
యాసిడ్ దాడులు చేస్తారా!
ఆ, దుర్మాగులకు శిక్షలు - జరిమానాలు విధించి - విడ్డిపెడితే;
వీధిలో ఇలాంటివాళ్లు పుట్టుకొస్తునే ఉంటే...
స్త్రీకి నిర్భయం ఉండేదెప్పుడు? ...॥ఉర॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం:7702977293

# పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: శుద్ధ పాడ్యమి రా.10.55; మఖ సా.4.14 ఉ.శే.వ.6.08వ రా.వ.12.07ల 1.42.

మంగళవారం 22-08-2017

**మేషం** : రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ లక్ష్యం నెరవేరుతుంది. ధీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న పనులు పూర్తవుతాయి. ఆది, సోమవారాల్లో కుటుంబీకులతో కలహాలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. **వృషభం** : మీ వ్యక్తిగత విషయాలు ఇతరుల ముందుకు ఏకరువు పెట్టడం మంచిది కాదని గమనించండి. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కాంట్రాక్టు సంబంధించిన వ్యవహారాల్లో పునరాలోచన అవసరం. బంధువులతో చిన్న చిన్న కలహాలు జరిగే ఆస్కారం ఉంది. **మిథునం** : ప్రైవేటు సంస్థల్లోని వారికి నిరుత్సాహం తప్పదు. హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్, వృత్తుల వారికి పురోభివృద్ధి. విద్యార్థులకు క్రీడ, కళారంగాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. చిట్స్, ఫైనాన్స్ రంగాల వారికి ఒత్తిడి తప్పదు. **కర్కాటకం** : రావలసిన ధనం కోసం శ్రమాధిక్యత, ప్రయా సలు తప్పవు. గృహ మరమ్మతులు, మార్పులు అనుకూలిస్తాయి. భాగస్వామిక వ్యాపారాల్లో కష్టనష్టాలు ఎదుర్కోవలసి వస్తుంది. నిరుద్యోగుల యత్నాలు నెరవేరగలవు. **సింహం** : మీ కుటుంబీకుల ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం. మీ వాహనం ఇతరులకు ఇవ్వటం వల్ల ఇబ్బందులకు గురికాక తప్పదు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. **కన్య** :రావలసిన పత్రాలు చేతి కందుతాయి. వ్యవసాయ రంగాల వారికి ఆశాజనకం. ఆడంబరాలకు, విలా సాలకు ధనం విరివిగా వ్యయం చేస్తారు. కుటుంబీకుల ఆరోగ్యంలో జాగ్రత్త అవసరం. క్రీడలపట్ల ఆసక్తి పెరుగు తుంది. విదేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. **తుల** : దైవ కార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహిం చలేరు. నూతన పరిచయాలు ఎడబాటు, ఇతర్రతా చికాకులు అధికమవుతాయి. ఇంజినీరింగ్, మెడికల్, శాస్త్ర రంగాల వారికి గుర్తింపు లభిస్తుంది. నూతన ప్రయాణాలు, తీర్థయాత్రలు అను కూలిస్తాయి. **వృశ్చికం** :ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రగతి పథంలో సాగుతాయి. పెద్దల మాటల పెడచెవిన పెట్టి ఇబ్బం దులకు గురికాకండి. దూర ప్రయాణాలు, తీర్థ యాత్రలు అనుకూలిస్తాయి. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది. **ధనుస్సు** : ప్రముఖుల కలయిక వాయిదా పడుతుంది. ఐరన్, సిమెంట్, కలప వ్యాపారస్తులకు పురోభివృద్ధి. స్త్రీలకు పనివారితో సమస్యలు తలెత్తుతాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవ హా రాల్లో ఆశా భంగం తప్పదు. బహుమతులు అందజేస్తారు. **మకరం** : ఎరు వులు, క్రిమి సంహారక మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. ధనం విరివిగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులకు అధి కారులతో ఏకీభావం కుదరదు. వైద్యరంగాల్లోని వారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. **కుంభం** : వస్త్ర, బంగారు, వెండి, లోహ వ్యాపారస్తులకు పురోభివృద్ధి. గృహంలో మార్పులు, చేర్పులు చేస్తారు. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా పడతాయి. అకాల భోజనం వల్ల ఆరోగ్యంలో చికాకులు తప్పవు. **.మీనం** : ప్రియతములలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. కాంట్రాక్టర్లకు నూతన ఒప్పందాలు అనుకూలిస్తాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. స్త్రీలకు తల కళ్లు నరాలకు సంబంధించిన చికాకులు అధికమవుతాయి.

# సౌరాష్ట్రే సోమనాథంచ..

## సంకీర్తన





పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమస్థానంలో వున్న సోమనాథక్షేత్రం గుజరాత్‌లో వుంది. లయకారకుడు జ్యోతిర్లింగ ఆకారంలో భక్తులకు యుగయుగాల నుంచి దర్శనమిస్తూ అభయమిస్తున్నారు. అనేక దండయాత్రలకు గురైనప్పటికీ తిరిగి పునర్ నిర్మితమైన క్షేత్రమది. సిరిసంపదలతో వున్న ఈ క్షేత్రంపైకి అనేక మంది విదేశీపాలకులు దండయాత్రలు చేశారు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన క్షేత్రం కాబట్టే సోమనాథక్షేత్రంగా పేరొం దింది. దక్షప్రజాపతి తన 27 కుమార్తెలను చంద్రునికిచ్చి వివాహం చేశాడు. అయితే చంద్రుడు రోహిణితో మాత్రమే సఖ్యంగా వున్నాడని మిగిలిన భార్యలు తమ తండ్రైన దక్షప్రజాపతికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహం చెందిన ఆయన చంద్రుడు క్షయవ్యాధితో బాధపడాలని శాప మిచ్చాడు. దీంతో భూలోకంపై వచ్చిన చంద్రుడు ప్రస్తుత క్షేత్రమున్న ప్రాంతంలో శివ విగ్రహాన్ని ప్రతిష్టించి తపస్సు చేశాడు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై శాపం నుంచి విముక్తి కలిగించాడు. 27 సతీ మణులను సరిసమానంగా చూసుకోవాలని చంద్రునికి హితవు పలికాడు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన ప్రదేశం కాబట్టి సోమనాథక్షేత్రంగా పేరొచ్చింది.

చంద్రుడికి ఈ క్షేత్రంలో శాపవిముక్తి కలిగింది. దీంతో ఆయన పరమానందభరితుడై బంగా రంతో ఆలయం నిర్మించినట్టు తెలుస్తోంది. అనంతరం రావణా సురుడు వెండితో ఆలయాన్ని నిర్మించ గా, ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు చందనపు చెక్కలతో నూతన ఆలయాన్ని నిర్మించి నట్టు పురాణాలు పేర్కొం టున్నాయి. శివపురాణం, నంది పురాణంలో పరమేశ్వ రుడు ఇలా పేర్కొం టాడు. 'అన్ని చోట్ల నేనుంటాను. పన్నెండు ప్రదే శాల్లో మాత్రం మరింత ప్రభావ వంతంగా వుంటాను' ఈ పన్నెండు ప్రదేశాలనే ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలుస్తారు. సాక్షాత్తు ఆ లయకారకుడు ప్రత్యక్షంగా ఈ క్షేత్రాల్లో కొలువ్కెవున్నాడు.

అందుకనే ఈ క్షేత్రాలు పరమపవిత్రమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో గుజరాత్‌లోని సోమనాథ ఆలయం మొదటిది. అందుకనే ఇది మహిమాన్విత క్షేత్రమైంది. సోమనాథ క్షేత్రంలో భారీ సంపద వుండటంతో అనేకసార్లు దండ యాత్రలకు గురైంది. క్రీ.శ. 1024లో గజనీ పాలకుడ్కెన మహమ్మద్ చేసిన దండయాత్రలో ఆలయం తీవ్ర నష్టానికి గురైంది. ఆ సమయం లోనే ఆలయం నుంచి ఎక్కువ సంపదను గజనీకి తరలించినట్టు చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం స్థానిక పాలకులు తిరిగి నిర్మించారు. ఢిల్లీ పాలకుడ్కెన అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పాలనలోనూ ఆలయంపై దాడులు జరిగాయి. జునాగఢ్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తరువాత ఉక్కుమనిషి, భారతదేశ ప్రథమ హోంమంత్రి వల్లభాయ్‌పటేల్ ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. 1951లో నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. భారత దేశ రాష్ట్రపతి బాబురాజేంద్రప్రసాద్ ఆలయాన్ని ప్రారం భించారు.

ఆలయాన్ని తిరిగి నిర్మించేందుకు నిధుల సేకరణ చేయకుండా కేవలం భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించడం విశేషం. యుగయుగాలుగా భక్తుల కోసం కొలువ్కెవున్న సోమనాథమూర్తి తన దివ్యశక్తితో అందరిని ఆశీర్వదిస్తుంటారు.

**సౌరాష్ట్రే సోమనాథంచ...**

ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనాల్లో మొదటి లింగం సోమనాథ్‌లో వుంది. ఈ పట్టణాన్ని ప్రభాస్ పటాన్ అనికూడా పిలుస్తారు.

# ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు



విజయనగరం: స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు సోమవారం నాడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వ్యధ విభాగ పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ వ్యధ విభాగంకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు నుండి 25 దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా ఎస్పీ ఈ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశంలను స్వయంగా పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపినారు. వాటిలో ముఖ్యమైన ఫిర్యాదులు. జామి మండలం బలరాంపురంకు చెందిన అప్పారావుకు గల భూమిని అమ్మేందుకు విశాఖపట్నంకు చెందిన కోనజ్యోతి సీతా కృష్ణకుమారిగార్కి 2007లో పురోణి వ్రాసినట్లు, ఆ సమయంలో కొంత మొత్తంను తీసుకున్నట్లు, తరువాత సదరు కొనుగోలు చేసే వ్యక్తి ఇంత వరకు కనిపించలేనట్లు, ఈ విషయమై 2009 తనకు లాయరు నోటీసు ఇవ్వగా, తాను సమాధానం చెప్పినట్లు, కాని, నేడు మళ్ళీ తనని బెదిరిస్తున్నట్లు ఎస్పీకి ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా ఎస్.కోట సిఐను ఆదేశించారు. విజయనగరం పట్టణంకు చెందిన ధర్మారావు అనే వ్యక్తి ఇనుప గ్రిల్స్ తయారు చేసేందుకుగాను నారాయణరావు అనే వ్యక్తికి కొన్ని నెలల క్రితం రూ॥ 3 వేలు అడ్వాన్సుగా ఇచ్చినట్లు,, సదరు వ్యక్తి ఒప్పుకున్న పనులు చేయకుండా, తీసుకున్న అడ్వాన్సు సొమ్ములు చెల్లించకుండా తిప్పుతున్నట్లుగా ఎస్పీకి ఫిర్యాదు చేసారు. ఫిర్యాదుదారులు సీనియర్ సిటిజన్స్ అయినందున ఈ ఫిర్యాదుపై ఎస్పీ తీవ్రంగా స్పందించి, తక్షణం న్యాయం చేయాల్సిందిగా స్థానిక 2వ పట్టణ సిఐను ఆదేశించారు. స్థానిక 2వ పట్టణం సిఐ నారాయణరావు వెంటనే పిలిపించి మాట్లాడడంతో పని ఒత్తిడి కారణంగా సకాలంగో పనులు పూర్తి చేయలేక పోయానని తెలిపి, తీసుకున్న అడ్వాన్సు సొమ్మును ఫిర్యాదుదారునికి అందజేసారు. దీనితో ఫిర్యాదుదారుడు పోలీసుల చర్యల పట్ల ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఫిర్యాదుల విభాగంకు వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తక్షణం స్పందించాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని జిల్లా ఎస్పీ జి. పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు.

### స్వచ్ఛతాన్ కార్యక్రమంపై

## నూతన ఆలోచనలపై పోటీలు



విజయనగరం: మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ మరియు త్రాగునీరు, పరిశుభ్రత మంత్రిత్వ శాఖ, భారతదేశ ప్రభుత్వం వారు స్వచ్ఛతాన్ 1.0 కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలక్టర్ వివేక్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్వచ్ఛ భారత్ మిషన్ అమలు చేయుటలో గల ఇబ్బందులను పరిష్కారం సూచించుట, అమలు విషయంలో నూతన పద్ధతులు, ఆలోచనలు అందించేందుకుగాను పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పాఠశాల, కళాశాలలు విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, నిపుణులు నూతనంగా ఏర్పడుతున్న సంస్థలను గ్రూపులుగా ఏర్పాటు చేసి పోటీలు నిర్వహిస్తామన్నారు. నూతన ఆలోచనలు అందించే ప్రజలకు, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ఉంటాయని, ఈ పోటీలలో అన్ని వయస్సుల ప్రజలు పాల్గొనవచ్చున్నారు. ఈ పోటీలలో మూడు రౌండ్లు నిర్వహిస్తామని, పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడాలని, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యశాఖ పర్యవేక్షక ఇంజినీరు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి, విజయనగరం వారి నుండి వివరాలు పొందవచ్చున్నారు. ఈ పోటీలలో పాల్గొనుతకు ఆగష్టు 31 చివరి తేదియని, ఆసక్తి గలవారు 9100120701, 9100120704 సెల్ ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.

## వరుణుని కటాక్షం కొరకు పూజలు



లక్కవరపుకోట: ఈ ప్రాంతంలో వర్షధారంలు వేస్తారు. పంటల్లో ముఖ్యమైనది వరి. అయితే సరైన వర్షాలు నేటికి వరినాట్లు పడలేదు. మరోప్రక్క ఖరీఫ్ పంట కాలం ముగుస్తున్నది. దీనితో ఇక్కడ రైతాంగంలో అందోళన మొదలైంది.

అలాగే సాధారణ ప్రజలకు భవిష్యత్తులో త్రాగు నీరు, వాడకం నీటి విషయంలో చాలా కష్టకాలం వచ్చింది. దీనితో వరుణుని కటాక్షం కోసం పూజలు ప్రారంభించారు. సోమవారం లక్కవరపుకోట గ్రామ పెద్దలు ఎస్.పెదబాబు శ్రీ వీరభద్రస్వామి వారి ఆలయంలో మహారుద్రాభిషేకం, వరుణయాగం జరిపించారు. స్థానిక ఎమ్మెల్యే లలితకుమారి, తహాశీల్దార్ రాములమ్మ, పలువురు మహిళలు ఇక్కడ జరిగిన పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కిత్తన్నకట్టు, చెరువు వద్ద గల దేవేంద్రునికి వర్షం కురవాలని ప్రత్యేక పూజలు మోటూరు శ్రీరామమూర్తి, లక్ష్మి దపంతులు నిర్వహించారు. పురోహితులు శ్రీహరి శర్మ పూజలు భక్తులు జరిపించగా ఇక్కడ జరిగిన కార్యక్రమంలో వార్డు మెంబరు ఎమ్.గోవిందరావు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

వర్షాలు కోసం దేవేంద్రునికి పూజలు చేయడం కొన్నేళ్ళుగా జరుగుచున్న ఆనవాయితీ కార్యక్రమం.

### గిరిజనులకు

## ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

విజయనగరం: భారతదేశంలో గిరిజన యూనివర్సిటీ రెండవది. కాబట్టి తక్షణమే గిరిజన యునివర్సిటీ పనులను ప్రారంబించాలని, స్థానిక జిల్లాలో కొత్తవలస మండలంలోని అప్పన్నదొర పాలెం గ్రామ సమీపంలో తల పెట్టనున్న గిరిజన యునివర్సిటీ ప్రహరీ గోడ నిర్మాణంపై శంఖుస్థాపన చేయించి, రాష్ట్రంలో గిరిజన నాయకులు, జిల్లాలో గిరిజన సంఘ నాయకులకు పిలువకుండా వారిని అవమానించడంపై గిరిజనులు వీరికి ఏమి తెలియదని మరియు వీళ్ళకి మాట తీరు రాదని, తెలియదని అవమానించడం కాదు. రాష్ట్రంలో 45 లక్షలు గిరిజనులకు అవమానపరచడం మంచిదికాదు. గిరిజన యునివర్సిటీ గిరిజనులే స్వచ్ఛందంగా 120 ఎకరాలు భూమిని ఇచ్చారని గిరిజన యునివర్సిటీ కొత్తవలసలో ఏర్పాటు గిరిజనలందరు సంయుక్తంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు అడ్డూరి. పైడితల్లిదొర, గిరిజనలకు క్షమాపణ ఎస్.కోట ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్ చేశారు. వారిలో ఎమ్.అమర్‌నాథ్, ఎ. తవిటిదొర, కె.అప్పారావు, ఎమ్. సత్యనారాయణ, డి.శ్రీను, ఎమ్. రామారావు, సి.హెచ్ బంగారుదొర తెలియజేసారు.

### డయల్ యువర్ కలెక్టరు కార్యక్రమానికి

## 9 ఫోన్ కాల్స్

విజయనగరం: సోమవారం కలక్టరు సమావేశ మందిరంలో జాయింట్ కలక్టర్-2 కె.నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె.సాల్మన్ రాజ్ కుమార్ సంయుక్తంగా నిర్వహించిన డయల్ యువర్ కలక్టర్ కార్యక్రమానికి 9 ఫోను కాల్స్ ద్వారా ప్రజలు తమ వినతులను తెలియజేసారు. వివిధ సమస్యలపై వచ్చిన వినతులపై జాయింట్ కలక్టర్-2 కె.నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె.సాల్మన్ రాజ్ కుమార్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ అనిత, ప్రత్యేక ఉప కలక్టర్లు శ్రీలత, బాల త్రిపరు సుందరి, హౌసింగు పిడి రమణమూర్తి, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ జెడిలు లీలావతి, డా. సింహాచలం, ఉద్యానశాఖ డిడి లక్ష్మీనారాయణ, మార్కెటింగ్ శాఖ ఎడి శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఎ.ఇ.రాబర్ట్స్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సునీల్ రాజ్‌కుమార్, ఎస్.సి., బి.సి. కార్పొరేషను ఇడిలు రాజు, నాగరాణి, సర్వే ఎ.డి. గోపాలరావు, డి.ఇ.ఓ. అరుణకుమారి, ఎస్.ఎస్.ఎ. పిఒ లక్షణరావు, డిఎంఅడ్‌హెచ్‌ఒ డా.పద్మజ, డిసిహెచ్‌ఎస్ డా.ఉషశ్రీ, బి.సి. సంక్షేమాధికారి ఖుష్బుకతారి, జిల్లా పౌరసరఫరాల అధికారి శాంతి కుమారి, చేనేత ఉద్యాన శాఖ ఎ.డి. పెద్దిరాజు, విభిన్న ప్రతిభా వంతుల శాఖ ఎ.డి. సత్యనారాయణ, ఎల్‌డిఎం గురవయ్య, గ్రామీణ నీటి సరఫరా ఎస్.ఐ రమణమూర్తి, ఆర్ అండ్ బి ఎస్.ఇ. కాంతిమతి, డిపిఒ సత్యనారాయణ, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట ఎస్‌బిఐలో నో నెట్‌వర్క్



పని చేయని బ్యాంకు నెట్‌వర్కు

రావికమతం : రావికమతం మండలం కొత్తకోట స్టేట్‌బ్యాంకులో సోమవారం ఆన్‌లైన్ సేవలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నెట్‌వర్క్ పని చేయకపోవడంతో ఖాతాదారులు తీవ్ర అసహనం, అవస్థలు పడ్డారు. దీంతో ఏం చేయాలో తెలియని స్టేట్‌బ్యాంకు ఆవరణలో ఉండిపోయారు. ఈ విషయమై మేనేజర్‌ను అడగ్గా సాంకేతిక లోపం కారణంగా నెట్‌వర్క్ పని చేయడం లేదన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారం కోసం వినతి




నిరసన తెలియజేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద రైతులు ఆందోళన నిర్వహించి నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు మాట్లాడుతూ జిల్లాలో కరువు వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా మండలాల్లోని రైతులు, వరి పంటతో పాటు అన్ని రకాల పంటలు ఎండిపోయి నష్టాల ఊబిలో కూరుకుపోయి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విపరీతమైన కరువు ఏర్పడి రైతులు ఉపాధి నిమిత్తం కూలీ పనుల కోసం వివిధ రాష్ట్రాల వలసలు పోవుతున్నారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి రైతులకు కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పనులు కల్పించి రోజుకు రూ.400 కూలీ చెల్లించాలన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని, ఉపాధి కూలీలకు బకాయి పడ్డ డబ్బులు వెంటనే చెల్లించాలని, పోస్టల్ ద్వారా ఉపాధి డబ్బులు చెల్లించాలన్నారు. ఆధార్ లింక్ పెట్టకుండా బ్యాంకు ద్వారా డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.తాతబ్బాయి,. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా కార్యవర్గం సభ్యులు పి.రామునాయుడు, రుత్తల అప్పలనాయుడు(బుజ్జి) అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌లతో సమస్యల పరిష్కారానికి కృషి



గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో

నర్సీపట్నం : గ్రీవెన్స్ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నర్సీపట్నం ఆర్డీవో కె.సూర్యారావు అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో భూసమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, రేషన్ తదితర సమస్యలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తే పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## 10 రూపాయల బిళ్లలు తీసుకోని యూనియన్ బ్యాంకు



మారని 10 కాయిన్స్

నర్సీపట్నం : నర్సీపట్నం యూనియన్ బ్యాంకులో సోమవారం ఉదయం 10 రూపాయల నాణేములు తీసుకోమని తిరస్కరించారు. రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు 10 రూపాయల నాణేములు తీసుకోమని గానీ, మారవని గానీ బ్యాంకు అధికారులు చెప్పకూడదు. పిల్లలు పొదుపు చేసుకున్న 10 రూపాయిల కాయిన్స్ రూ.2వేల రూపాయలను ఒక మహిళ బ్యాంకుకు తెచ్చింది. గంటల పాటు క్యూలో ఉన్న తర్వాత బ్యాంకు సిబ్బంది ఈ నాణేములను తీసుకోలేదు. దీంతో ఆ మహిళ ఎవరికి చెప్పుకోవాలో తెలియక పలు అవస్థలు పడింది. ఇప్పటికైనా బ్యాంకుల ఉన్నతాధికారులు స్పందించి 10 నాణేములు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### కిలిమంజారో శిఖర అధిరోహికులకు

## ఘనసన్మానం

### రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా గిరిజన యువకులు





విజయనగరం : కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన జి.రమణ (విజయనగరం), జి. చిన్నమ్మలు (శ్రీకాకుళం జిల్లా)కు విజయనగరం రైల్వేస్టేషన్‌లో వివిధ సంఘ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆఫ్రికా ఖండం టాంజేనియా దేశంలో కిలిమంజారో శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం పలికారు. రెండు తెలుగు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కిలిమంజారో పర్వత శిఖరాన్ని అధిరోహించిన గిరిజన యువకులుగా పేరుగాంచినారు. శిఖర అధిరోహణ చాలా గర్వంగా ఉందని, ఈ జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తెచ్చారని సంఘ నాయకులు కొనియాడారు. భవిష్యత్‌లో ప్రపంచంలో ఉన్న ఎత్తైన శిఖరాన్ని అధిరోహించి రికార్డును సృష్టిస్తానని జి. రమణ తెలిపారు. పి.భగవాన్, ఆర్. శశిభూషణ్, పేకేటి చంద్రరావు, గేదెల లక్ష్మణ్, గిరిజన సమైఖ్య టి.అప్పలరాజుదొర, పి. సింహాచలం గిరిజన యువజన సంఘం, జిల్లా అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLE**
**I.A.No.881/2015 in O.S.No.41/2006**

**Between:**
**Pilla Suryarao @ Chandrarao ...Petitioner/Plaintiff**
**And**
**Pilla Venkatarao and others ...Respondents/Defendants**
**To**
**11th respondent/11th defendant**
**Moturu Gopamma,**
**W/o.Koti,**
**Ravada Village**
**Parawada Mandal.**
**Visakhapatnam District**

**NOTICE**

The Petitioner/Plaintiff filed the above suit for partition of the schedule property against the defendants in the aforesaid suit in the above court. During pendency of the above suit. 4th defendant namely Karri Bhairagi expired on 16-09-2015 and the petitioner/plaintiff filed a petition to bring the L.Rs.of the deceased Karri Bhairagi in I.A.881/2015 in O.S.41/2006 on the file of the aforesaid court and in the said petition. The Honourable court ordered notice to the 11th respondent /11th defendant and posted the matter to **22-08-2017**. You should attend in the aforesaid court on **22-08-2017 at 10.30 A.M** and file objections if any. Take notice that in default of your appearance on that day and time and mentioned above. The petition will be heard and determined in your absence.

**//BY ORDER//**

Anakapalle,
Dt.19-08-2017

**P.Sreenivasa Patnaik**
**Advocate for Petitioner /Plaintiff**

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, GAJUWAKA**
**E.A.183/2017 IN E.P.189/2010**
**IN**
**O.S.No.72/1999**

**Between:**
**Sri.A.Uma Maheswara Rao ...Petitioner/Decree Holder**
**And**
**MACE Employees Welfare Society represented**
**By its Secretary and another ...Respondents/Judgment Debtors**
**To,**
**R-1:MACE Employees Welfare Society, a Society registered under Societies Registration Act, having its Office at AP Industrial Estate, Autonagar, Visakhapatnam represented by its Secretary.**
**R-2: Marine and Communications Electronics (India) Limited, a Company registered under Companies Act, having its Office and Factory at AP Industrial Estate, Autonagar, Visakhapatnam represented by its Managing Director.**

**NOTICE**

WHEREAS the above named Petitioner/Decree Holder has made an application under Order XXI, Rule 106 of Civil Procedure Code to set aside the dismissal order dt.03-12-2015 passed in the above E.P and the same is posted for issuance of notice to the respondents to **04-09-2017.** You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above petition on **04-09-2017 at 10.30 A.M** in default of your appearance on that day, the petition will be heard and determined in your absence.

**(By Court Order)**

**B.Yasodhara Vedamani**
**Advocate**
**Gajuwaka, Visakhapatnam.**
**Cell No:9246621519**

# 6వ రోజుకు చేరిన తపాల ఉద్యోగుల నిరవాధిక సమ్మె




యానాం : యానాం ఉపతపాల కార్యాలయం మరియు దాని పరిధిలోని 11 బ్రాంచి పోస్టు ఆఫీసులు చేస్తున్న నిరవాధిక సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది. 7వ వేతన కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన జిడిఎస్ రిపోర్టు వెంటనే అమలుచేయాలని 8 గంటలు పని కల్పించి ఉద్యోగాని క్రమబద్ధీకరించాలని కోర్టు తీర్పు ప్రకారం పింఛన్లు మంజూరుచేయాలని సీని యార్టీ ప్రాతిపదికన పదోన్నతి కల్పించాలంటూ యానాం పోస్టు ఆఫీసు కార్యాలయం ఎందుట నిరవాధిక సమ్మె చేపట్టారు. దీంతో గ్రామీణ ప్రాంతాలోని బట్వాడా, డిపాజిట్‌లు, విత్‌డ్రాలు, ఉపాధికూలీల వేతనాలు కార్యకలాపాలు స్థంభించిపోయాయి. దీనివలన గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమ్మెలో సుంకరపాలెం, ఇంజరుం, పిల్లంక, కోలంక , పల్లిపాలెం, ఉప్పంగలా, జార్జిపేట, నీలపల్లి, వెదురులంక, గుత్తినదీవి, జి మూలపాలెం బ్రాంచిల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విధులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిఐ, సిబ్బందిపై దాడి

పిఠాపురం : ప్రోహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆదేశాల మేరకు గొల్లప్రోలు పట్టణం నందు గల రాయవరం రోడ్డులో మొగలి బార్ అండ్ రెస్టారెంట్ మీద ఆదివారం రాత్రి 9గంటలకు ఎక్సైజ్ సిబ్బందితో సహా సిఐ వెంకటేశం రైడింగ్ నిర్వహించడానికి వెళ్లగా, ఆ సమయంలో బార్ నిర్వహకులు మీరు ఎవరు..? ఎలా రైడ్ చేస్తారు..? అని ఎదురు తిరిగి విధులకు ఆటంకం కల్పించి, నిర్భంధించి దాడి చేసారని గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో పిర్యాధు చేయగా స్టేషన్ ఎస్సై బి.శివకృష్ణ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఎక్సైజ్ సిబ్బందిపై దాడి చేసిన మొగలి రాజు, పడాల శ్రీను, రాజేష్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి ఆరెస్ట్‌చేశారు.

అనంతరం సోమవారం ఉదయం కోర్టుకి హాజరుపరచామని విలేఖరుల సమావేశంలో ఎస్సై శివకృష్ణ తెలిపారు.

# విద్యార్థులకు మొక్కలు దత్తత చేసిన రాధమ్మ



అమలాపురం : సమాజంలో పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించేందుకు పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని సామాజిక వేత్త బి.ఎస్.రాధమ్మ అన్నారు. అల్లవరం మండలంలోని దేవగుప్తం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అమలాపురం చిరంజీవ నర్సింగ్ హోమ్ అండ్ ఎమర్జన్సీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత హైస్కూల్ ప్రాంగణంలో రాధమ్మ, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని ఎప్పటికప్పుడు పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. మొక్కల పెంపకంతో వాతావరణాన్ని సమతుల్యత జరగడమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో మొక్కలను పరిరక్షించేందుకు ఒక్కో మొక్కకు ఇద్దరు విద్యార్థులు చొప్పున దత్తత ఇచ్చి వాటిని సంరక్షించాలని సూచించారు. తదుపరి ఆరు నెలల అనంతరం మొక్కల సంరక్షణలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని రాధమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు, ట్రిపుల్ ఐటికి ఎంపికైన పోతుల లక్ష్మీప్రియాంకకు రూ.2వేలు నగదు బహుమతిని అందజేసారు. ఈ కార్యక్ర మంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం అప్పారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు అడబాల బాలకృష్ణ, కె.వెంక టేశ్వరరావు, గాదిరాజు కృష్ణవేణి, ఆర్.వి.సుబ్బా రావు, జి.శ్రీనివాసరావు, కె.వి.వి. సత్యనారాయణ, కె.భాగ్యలక్ష్మి, పి.అనూరాధ, అటవీ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్, చిరంజీవ నర్సింగ్ హోమ్ అండ్ ఎమర్జన్సీ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధర్ థెరిస్సా ట్రస్ట్ కు చీరల పంపిణీ



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ సత్యదేవ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు మండలం కొడమవోలు గ్రామం అమాలి కాలనీ మధర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సిహెచ్. స్వామి సత్యదేవ స్వచ్ఛంద సంస్థ తరుపున సంస్థ అధ్యక్షుడు రేపాక.వీర్రాజు సెక్రటరీ ఇండుగపల్లి నూకరాజు దాసరి స్వామి బళ్ళ హరిబాబు మరియు బేసిక్ హెల్త్ కేర్ సొసైటీ సెక్రటరీ పదిలం బెన్నబాబు కలసి మధర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వార్కి సుమారు 500 చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బళ్ళ కృష్ణ, గంపల రాజు, గంపల మణికుమార్, ఇండుగ పల్లి సత్తిబాబు, ఉండ్రాజపు.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని ఎంపికి వినతి

తాళ్లరేవు : మానసిక రుగ్మతులతో బాధపడుతున్న వికలాంగులకు మందులు సక్రమంగా అందకా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొతమంది అనారోగ్యంతో సతమతమవుతున్నారని తాళ్లరేవు మండల ఉషోదయ వికలాంగుల సంఘం ప్రతినిధులు అమలాపురం ఎంపి పి. రవీంద్రబాబుకు ఒక వినతిపత్రంలో తెలిపారు. కాకినాడలో ఉషోదయ వికలాంగుల సంఘ కార్యదర్శి కావూరి శ్రీనివాసు, కోశాధికారి స్వర్ణ మహలక్ష్మీల బృందం ఎంపిని కలిశారు. మండలంలో సిఎస్ఆర్ ప్రాజెక్ట్‌ద్వారా ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో వికలాంగుల కార్యక్రమాలు నిర్వహించేవారమని గత ఏడాది నుండి ఆ ప్రాజెక్టు నిలచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గాడిమొగ, పి మల్లవరం చమురు సంస్థల నుండి సిఎస్ఆర్ నిధులను కేటాయించి వికలాంగులను ఆదుకోవాలని ఎంపిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# ఘనంగా ముగిసిన శ్రావణలక్ష్మీ పూజలు



విశాఖపట్నం : శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా 24వ తేదీ నుండి జరుగుతున్న శ్రావణలక్ష్మీ పూజలు సోమవారం ఆఖరి రోజు అగుటచే మహాపూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకలెక్టర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి శ్రీమతి ఎస్.జె. మాధవి, చైర్మన్ డబ్ల్యూ భాస్కరరావు, ధర్మకర్తలు సిహెచ్ చంద్రరావు, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి వి. రాంబాబు, పి. రామారావు, ఎస్ సూర్యకుమారి పర్యవేక్షకులు ఎస్‌వివి ఎస్ ఎస్‌ఎ ఎన్ రాజు, వేదపండితులు అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాపురం రానున్న అగ్రిగోల్డ్ చైతన్య యాత్ర

పెద్దాపురం : అగ్రిగోల్డ్ భరోసా చైతన్య యాత్ర ఈ నెల 22న పెద్దాపురం రానున్నది శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల 16న ప్రారంభమైన ఈ యాత్ర ఈ నెల 22న పెద్దాపురం రానున్నట్లు అగ్రిగోల్డ్ బ్రాంచి సిబ్బంది తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడంలో జరిగిన జాప్యంవలన ఇప్పటివరకు రాష్ట్రంలో 170 మంది మరణించినట్లు తెలిపారు. ఈ యాత్రకు బాధితులు హాజరుకావాలని కోరారు. వచ్చే నెల 17వ తేదీతో ఆనందపురంలో ఈ యాత్ర ముగియనున్నదని తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

పెద్దాపురం : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసవుకొవాలని మండల పరిషత్ అధ్యక్షుడు గుడాల రమేష్ కోరారు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ బి.సి., ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా ఆర్హులైన అభ్యర్థులకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మరో విడత రుణాలు మంజూరుకు, అభ్యర్థులకు ఇంటర్వ్యూలను తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ ఉద్యమ స్ఫూర్తితో ప్రతిగ్రామంలోను వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

## స్టేట్ కారటే ఛాంపియన్‌షిప్ పోటీలలో భీమిలి విద్యార్థుల ప్రతిభ

భీమునిపట్నం : భీమునిపట్నం యునైటెడ్ సోటోకాన్ కరాటే డు ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ వారు గాజువాక నిర్వహించిన స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో భీమిలి ఇండియన్ కొరియన్ కరాటే అకాడమికి చెందిన ముగ్గురు విద్యార్థులు బోరపేటకు చెంది బోర రమేష్‌కు కుమతి పోటీలో 2వ స్థానం, కాటా పోటీలో 3వ స్థానం, బి. అప్పలరాముకు కుమతిపోటీలో 3వ స్థానం, కాటా పోటీలో 2వ స్థానం, మన్యాల తాతారావుకు కుమతిపోటీలో 2వ స్థానం, కాటా పోటీలో 3వ స్థానం వచ్చాయని భీమిలి ఇండియన్ కొరియన్ కరాటే అకాడమీ ప్రెసిడెంట్ అండ్ కోచ్ ముగడ వెంకటరమణ యాదవ్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన అభినందించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 8 మందిపై కేసు నమోదు

రావులపాలెం : ఇటీవిల కాలంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపద్యంలో ఆదివారం రాత్రి రావులపాలెం పోలీసులు నేషనల్ హైవేపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న కొంతమంది యువకులను అదుపులోకి తీసుకొని 7 మోటారు సైకిళ్ళను, ఒక ఆటోను సీజ్ చేసినట్లు ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వారితోపాటు అమాయకులు బలౌతున్నారని, వీటిని నివారించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు.

## పోటీ పరీక్షలపై అవగాహనా సదస్సు

రావులపాలెం : రావులపాలెంలో గల సంహిత జూనియర్ కళాశాల నందు ఈ నెల 28 న మధ్యాహ్నం 2 గంటలకు కాంపిటేటివ్ పరీక్షలపై అవగాహనా సదస్సు నిర్వహించబడునని ఏఓ దండు రాజ్‌కుమార్ రాజు తెలిపారు.

ఈ అవగాహనా సదస్సులో ముఖ్య అతిధిగా హైదరాబాద్ ఇండియన్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ స్కూలు డైరెక్టర్ సి.హెచ్. సూరిబాబు, విశిష్ట అతిధిగా బి. వెంకటరత్నం, ఎమ్. శ్రీనివాస్‌లు పాల్గొని జనరల్ స్టడీస్, అర్థమెటిక్, రీజనింగ్‌పై అవగాహ కల్పిస్తారని, ఈ అవగాహనా సదస్సులో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# మంత్రి వ్యాఖ్యలకు దళితుల నిరసన



యానాం : ఆంధ్ర రాష్ట్ర మంత్రి వర్యులు సిహెచ్ ఆదినారాయణరెడ్డి దళితులను దూషిస్తూ తిరుపతిలో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ సర్కిల్‌లో డాక్టర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌పి నాయకులు మోకా మోహనరావు, పి. విష్ణు మూర్తి, ఎ. కుటుంబరావు, నిరసనకారులను ఉద్దేశించి మాట్లాడారు. దళితులపై మంత్రి చేసిన ధూషణలను తీవ్రంగా ఖండించారు. దళిత సామాజిక వర్గాలపై రాజకీయ నాయకులు వివక్ష వ్యాఖ్యలను అడ్డుకట్టవేయడానికి మంత్రి వర్గం నుంచి ఆయనను తొలంగించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు జగడ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షు లు కె. రఘు, కార్యదర్శి ఎం. శ్రీను, దళితల నాయకులు, తదితరుల పాల్గొన్నారు.

# 23న మిని జాబ్ మేళా

పిఠాపురం : ఈ నెల 23వ తేదీన బుధవారం నాడు ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజి ఎదురుగా ఉన్న మున్సిపల్ కళ్యాణ మండపం నందు ఉదయం 9.00 గం.ల నుండి మిని జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ తమ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ జాబ్ మేళాలో ఫాక్స్‌కాన్ మొబైల్ తయారీ కంపెనీ నందు జాబ్ చేయుటకు 10వ తరగతి నుండి డిగ్రీ వరకూ మరియు డిప్లొమో విధ్యార్హత కల్గిన నిరుద్యోగులు అందరూ అర్హులని, ఈ కంపెనీ మహిళలకు మాత్రమే ఉద్యోగవకాశం కల్పింస్తుందన్నారు. టివిఎస్ గ్రూప్స్ నందు 10వ తరగతి నుండి డిగ్రీ, ఐ.టి.ఐ. మరియు డిప్లొమో విధ్యార్హత కల్గిన నిరుద్యోగులు అందరూ అర్హులని, ఈ కంపెనీ బాయ్స్ మరియు స్త్రీలకు అవకాశాలు ఉన్నాయన్నారు.

ఆశక్తిగలవారు నిరుద్యోగులు తమ విద్యార్హతలు జిరాక్స్ కాపీతో మరియు బయోడేటాను తీసుకొని రావలెను ఎమ్మెల్యే ఎస్.వి.యస్.ఎన్.వర్మ తెలియజేసారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు సద్దినియోగపరుచుకోవాలన్నారు.

# సత్యసాయి సమితి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యం



భీమునిపట్నం : భీమునిలో గల సత్యసాయి సమితి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విశాఖపట్నం ఐ కంటి ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ ఇ సుభద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సుమారు 50 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో సత్యసాయి సమితి కన్వీనర్ పి. బాల కో కన్వీనర్ ఆర్ కరుణాకర్, జోనల్ కో ఆర్డినేటర్ ఎం.వి. సత్యసాయికుమార్, సత్యసాయి సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్.బి.ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ గా చామర్తి



అన్నవరం : రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన (ఆర్.బి. ఎస్) జిల్లా కో-ఆర్డినేటర్‌గా అన్నవరం దేవస్థానంలో వ్రత పురోహితునిగా పనిచేస్తున్న చామర్తి. సత్య నారాయణ మూర్తి (ఎం.పి) నియమితులయ్యారు. ఈ మేరకు ఆర్.బి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తంరాజు నియామకం పత్రాలు అందజేశారు. ఇప్పటికే చామర్తి అంతర్జాతీయ బ్రాహ్మిన్ పార్లమెంట్ (ఐ.బి.పి) జిల్లా సంస్థాన మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఆర్.బి.ఎస్ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నా నన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచిన బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణ సోదరులు, బ్రాహ్మణ సంఘాల సభ్యులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ సంస్థల ద్వారా సమాజంలోని పేద బ్రాహ్మణులకు ఇతోదిక సాయం చేస్తున్నామని, భవిష్యత్లో కూడా ఆ సహాయం కొనసాగిస్తామని తెలిపారు. ముఖ్యంగా అన్నవరం, చుట్టుపక్కల ఉన్న బీద బ్రాహ్మణులు వారి ఇబ్బందులను తమ దృష్టికి తెచ్చినట్లైతే సంఘ పెద్దలకు తెలియపరిచి వాటి పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని చామర్తి పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులతో పలు డాబా రెస్టారెంట్లులో ఆకస్మిక తనిఖీలు



రావులపాలెం : జాతీయ రహదారులకు, స్కూళ్ళకు, దేవాలయాలకు, నివాస గృహాలకు దూరంగా మద్యం షాపులు నడుపుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపద్యంలో రహదారులు అనుకొని ఉన్న రెస్టారెంట్లు, పాన్ షాపులు, హొటళ్ళులో మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో సోమవారం సిఐ బొక్కా పెద్దిరాజు ఆధ్వర్యంలో ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తన సిబ్బందితో కలసి రావులపాలెంలో పలు డాబా రెస్టారెంట్లులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భముగా సిఐ పెద్దిరాజు మాట్లాడుతూ డాబాల్లో అక్రమ మద్యం అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చిత్రభాను

## 'ఇంద్ర'లో దుమ్ము రేపిన ఆ బుడ్డోడు హీరోగా





'ఇంద్ర' సినిమా ఆరంభంలో వచ్చే ఓ సీన్ వస్తుంది గుర్తుందా? విలన్ శివారెడ్డికి భయపడి ఎవరూ ముందుకు రాక పోవడంతో నేను ఉన్నాను నాయనమ్మా అంటూ ఓ బుడ్డోడు కత్తి పట్టి తొడగొడతాడు. ఈ సీన్లో నటించిన మాస్ట్ తేజ పెరాఫార్మెన్స్‌కు ప్రేక్షకుల రోమాలు నొక్కబొడిచాయి. ఆ కుర్రాడు తెలుగులో 'ఇంద్ర'తో పాటు 'చూడాలని ఉంది', 'యువరాజు' ఇలా 50కి పైగా సినిమాల్లో బాల నటుడిగా చేశాడు. కొంతకాలంగా తర్వాత తెరమరుగైన ఈ కుర్రాడు మళ్లీ ఇన్నేళ్ల తర్వాత టాలీవుడ్‌కి హీరోగా పరిచయం కాబోతున్నాడు. మాస్టర్ తేజ ఇప్పుడు తేజగా మారి హీరోగా పరిచయమవుతున్నారు. ఈ లాంచింగ్ చిత్రాన్ని బెక్కం వేణుగోపాల్ (గోపి) నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి సంస్థలో దర్శకత్వ విభాగంలో దాదాపు ఎనిమిదేళ్లు పనిచేసిన హరి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాత గోపి మాట్లాడుతూ కథ అదుతేంగా కుదిరింది. విలేజ్ బ్యాక్‌డ్రాప్ లో జరిగే యూత్‌ఫుల్ లవ్ స్టోరీ ఇది. కుటుంబసమేతంగా చూసేలా ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 15 నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. ఉయ్యాల జంపాల స్వామిరారా చిత్రాలకు స్వరాలు సమకూర్చిన సంగీత దర్శకుడు సన్నీ ఎం.ఆర్. మా సినిమాకు బాణీలిస్తున్నారు. ఇతర వివరాలను త్వరలోనే తెలియజేస్తాం అని అన్నారు.

## ఆయనతో అనగానే భయం వేసింది..

# శ్రద్ధాదాస్



సినీ పరిశ్రమలో సత్తా ఉన్న యాక్టర్లలో శ్రద్ధా దాస్ ఒకరు. సిద్దూ ఫ్రమ్ శ్రీకాకుళం ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ సరసన ఆర్య - 2, కరుణాకరన్ దర్శకత్వంలో డార్లింగ్ , దిల్ రాజు మరో చరిత్ర చిత్రాల్లో నటించారు. పదేళ్ల కెరీర్‌లో పలు భాషా చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం హిందీ, బెంగాలీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల ఆమె నటించిన బాబూ మొషాయ్ బందూక్ బాజ్ చిత్రం సెన్సార్ కోరల్లో ఇరుక్కుంది. పలు సన్నివేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ 48 కట్స్ సూచించింది. దాంతో సెన్సార్ బోర్డుపై నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నెల 25న ఈ సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో పిల్మీబీట్ తెలుగు శ్రద్దాదాస్‌తో ప్రత్యేకంగా ముచ్చటించింది. ఆ వివరాలు.... హిందీలో 'బాబుమొషాయ్ బందూక్‌బాజ్', తెలుగులో 'పీఎస్‌వీ గరుడు వేగ 126.18ఎం' బెంగాలీ దర్శకుడితో హిందీ సినిమా చేస్తున్నాను. బాబు మొషాయ్ బందూక్‌బాజ్ సినిమాలో నవాజుద్దీన్ సిద్ధిఖీ, పీఎస్‌వీ గురుడలో రాజశేఖర్‌తో నటిస్తున్నాను. మరో హిందీ సినిమాలో నటీనటుల ఎంపిక జరుగుతున్నది. ఈ చిత్రంలో కష్టాలను ఎదుర్కొంటున్న భోజ్‌పురి హీరోయిన్ పాత్రను పోషిస్తున్నాను. హీరోయిన్ పాత్ర కాబట్టి చాలా గ్లామర్‌గా ఉండే దుస్తులు ధరించాను. ఐ లాషెస్ నుంచి ఇతర మేకప్ వస్తువులను వాడారు. నా పాత్ర చాలా బాగుంటుంది. చాలా గంభీరంగా కనిపిస్తాను. కానీ ఎదురించి మాట్లాడే పాత్ర కాదు. నవాజుద్దీన్ జీవితంలోకి ప్రవేశిస్తాను. ఈ సినిమాలో నేను ఓ వ్యాపారం చేస్తుంటాను. ఆ వ్యాపారం ఏమిటనేది నేను చెప్పను. అదేంటో తెరపైనా చూడాల్సిందే. బాబుమొషాయ్ బందూక్‌బాజ్ సినిమా ప్రారంభానికి ముందు మూడు రోజులు నిద్ర పట్టలేదు. చాలా భయం వేసింది. వణుకు పుట్టినంత పనైంది. ఆ తర్వాత క్యారెక్టర్‌లోకి వెళ్లిన తర్వాత ఆ భయం పోయింది. షూటింగ్‌లో నవాజుద్దీన్ ఎక్కువగా మాట్లాడడు. చాలా కామ్‌గా ఉంటాడు. సెట్లోకి అడుగుపెడితే నవాజుద్దీన్ కనిపించడు. ఆయనలో పాత్రనే కనిపిస్తుంది. పాత్ర గురించే ఆలోచిస్తాడు. క్యారెక్టర్ గురించి చాలా కష్టపడుతాడు. బాబుమోషాయ్ బందూక్‌బాజ్ చిత్రంలోని పాత్ర కోసం ముందస్తుగా కొంత వర్క్ చేశాను. భోజ్‌పురి హీరోయిన్ల హావభావాలను పరిశీలించాను. వారి భాషను, కొంత మంది హీరోయిన్ల బాడీలాంగ్వేజ్‌ను చూశాను. దాని వల్ల ఆ పాత్ర చేయడం చాలా సులభమైంది. ఈ సినిమాను అంగీకరించడానికి ప్రధాన కారణాలు కథ. నా క్యారెక్టర్. నవాజుద్దీన్ సిద్ధిఖీ నటించే అవకాశం రావడం.



ఇలియానా అడపాదడపా సినిమాలు చేసినా పెద్దగా క్రేజ్ రాలేదు. టాలీవుడ్‌లో అగ్ర నాయికగా ఎదిగిన కొద్ది కాలానికే బాలీవుడ్‌లో కెరీర్‌ను వెతుక్కుంటూ వెళ్లిన ఈ గోవా బ్యూటీకి 'బర్‌ఫీ' రూపంలో మంచి ఆరంభం దక్కింది కానీ, ఆ తర్వాత ఆశించిన రీతిలో విజయాలు లభించలేదు. 'ఫటా పోస్టర్ నిక్లా హీరో' యావరేజ్‌గా ఆడగా, 'కందిరీగ' రీమేక్ 'మై తేరా హీరో' సైతం అదే స్థాయిలో ఆడింది. సైఫ్ అలీఖాన్, గోవిందా కాంబినేషన్‌లో చేసిన 'హ్యాపీ ఎండింగ్' అయితే బాగా నిరాశపరిచింది. ఆ సినిమా వచ్చి సుమారు రెండేళ్లవుతోంది. 2015లో ఆమె సినిమా ఒక్కటి కూడా రాలేదు. తర్వాత అక్షయ్‌కుమార్‌తో 'రుస్తుం' చేసింది. ఆ సినిమా బాలీవుడ్ బ్లాక్ బస్టర్లలో ఒకటి అయినా అక్షయ్ కి పేరు వచ్చింది తప్ప ఇలియానా కు పెద్దగా ఒరిగిందేమీ లేదు... టాలీవుడ్‌లో అగ్రతార వెలుగొందిన ఆమె ప్రస్తుతం వేషాలు లేక తెలుగు పరిశ్రమకు దూరమైంది. టాలీవుడ్‌కు దూరమైన ఇలియానా బాలీవుడ్ అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నది. గత కొద్దికాలంగా హాట్ హాట్‌గా ఫొటో షూట్‌లకే పరిమితమైంది.ఒకప్పుడు వరుస తెలుగు సినిమాలతో అలరించిన ఇలియానా ఇప్పుడు బాలీవుడ్‌కు పరిమితమయింది. తెలుగులో అవకాశాలు లేకపోవడంతో ఇటువైపు చూడటం మానేసిన ఈ అమ్మడు వరుసగా

## అభిమానిపై ఇలియానా కోపం

ఇలియానా... ఒకప్పుడు కుర్రకారును ఊపేసిన పేరిది. దేవదాసుతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టి అనతికాలంలోనే స్టార్‌డమ్ సంపాదించింది ఈ గోవా బేబీ. అయితే కాలంకలిసిరాక ప్రస్తుతం తెలుగులో ఆఫర్లు అడుగంటాయి. దీంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన హిందీలో అవకాశాలను అందుకుంటోంది. అయితే, ఇటీవల ఓ పురుష అభిమాని ఆమె పట్ల అసభ్యంగా వ్యవహరించాడట. ఈ విషయాన్ని ట్విట్టర్‌లో వెల్లడించిన ఇలియానా.. అతని వికృత స్వభావంపై తీవ్రంగా మండిపడింది.

## ఏ హీరోకూ ఈ కష్టం రాకూడదు

## ముద్దు సీన్ అనగానే... అన్నయ్యా అనేసింది!



బాలీవుడ్లో ఇపుడు బాగా మార్మోగి పోతున్న పేరు నవాజుద్దీన్ సిద్ధిఖీ. ఇప్పటికే పలు చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నవాజుద్దీన్ ఈ నెల 25న 'బాబూమోషాయ్ బందూక్‌బాజ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాలోని వివాదాస్పద సీన్లు, సెన్సార్ గొడవతో నవాజుద్దీన్ మరింత పాపులర్ అయ్యాడు. సినిమా విడుదల నేపథ్యంలో ప్రమోషన్లలో బిజీ అయిపోయిన నవాజుద్దీన్.... తాజాగా ఓ న్యూస్ ఏజెన్సీతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. హీరోల సంగతి పక్కన పెడితే నటుడిగా బాలీవుడ్లో ప్రస్తుతం హయ్యెస్ట్ పేయిడ్ యాక్టర్ తానే అని ఫీలవుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. తాను ఎవరినీ ఇంత కావాలని డిమాండ్ చేయడం లేదని, తన నటనను చూసి నిర్మాతలే తనకు ఇంత అని ఫిక్స్ చేస్తున్నారని, రెమ్యూనరేషన్ విషయంలో తాను ఇంత వరకు ఏ నిర్మాతతోనూ గొడవ పడింది లేదు అని నవాజుద్దీన్ చెప్పుకొచ్చారు. చాలా మంది స్టార్లు బాలీవుడ్ నుండి హాలీవుడ్ వెళ్లాలని చూస్తున్నారు. దాన్నో పెద్ద అచీవ్మెంటులాగా భావిస్తున్నారు. ఇలాంటి భావన మన వాళ్లలో ఎందుకు ఉందో అర్థం కావడం లేదు. మన దగ్గర హాలీవుడ్‌కి ధీటుగా సినిమాలు వస్తున్నాయి, అదుతేమైన కటెంటుతో సినిమాలు తీస్తున్నాం, మన సినిమాలను చూసి మనం గర్వపడాలి అని నవాజుద్దీన్ అన్నారు.

## చిరంజీవికి ఉపాసన ప్రామిస్



మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు పండగరోజు. ఆగస్టు 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు. అభిమానులకు మాత్రమే కాదు....మెగా కుటుంబ సభ్యులకు కూడా ఇదో స్పెషల్ డే. స్పెషల్ డే సందర్భంగా ఏదైనా స్పెషల్ నిర్ణయాలు తీసుకోవడం తెలిసిందే. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కోడలు ఉపాసన ఓ ప్రామిస్ చేశారు. మామయ్య చిరంజీవి తనకు ఇచ్చిన అతిపెద్ద బహుమతి రామ్ చరణ్ అని, అతనితో పాటు కుటుంబాన్నంతటినీ ఎల్లవేళలా సంతోషంగా ఉంచడానికి తాను ప్రయత్నిస్తానని ప్రామిస్ చేసినట్లు ఉపాసన తెలిపారు. ప్రామిస్‌ను నిలుపుకోవడం ఒక అందమైన బాధ్యత అని, చిరంజీవిగారికి తానంటే ఎంతో నమ్మకమని, తాను చేసిన ప్రతి పనిని ఆయన పొగడుతారని, ఇంకా బాగా చేయాలని ప్రోత్సహిస్తారని ఉపాసన చెప్పుకొచ్చారు. చెర్రీకి వాళ్ల నాన్నంటే ఎంతో ఇష్టం. వాళ్లు తండ్రీ కొడుకుల్లా కాకుండా గురు శిష్యుల్లా ఉంటారని ఉపాసన పేర్కొనడం గమనార్హం. తనను ఇంట్లో ఎంతో గొప్పగా చూసుకుంటారు. ఇలాంటి ఇంట్లోకి రావడం తన అదృష్టమని ఉపాసన తెలిపారు. చిరంజీవి 150వ సినిమా తమ కుటుంబ సభ్యులందరికీ ఎమోషనల్‌గా బాగా కనెక్టయిన చిత్రమని ఉపాసన చెప్పారు. ఈ సినిమా చూసి తామంతా ఎంతో ఎంజాయ్ చేశామని ఉపాసన వెల్లడించారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.... తన బెస్ట్ ఫ్రెండ్ ఉపాసనను పెళ్లాడిన సంగతి తెలిసిందే. వారి వివాహం జరిగి దాదాపు ఐదేళ్లు పూర్తయింది. ఎంతో అన్యోన్యంగా జీవితం సాగిస్తున్నారు. అయితే వీరి వివాహం సమయంలో ఎన్ని విమర్శలు వచ్చాయో అందరికీ తెలిసిందే. అందుకు కారణం ఉపాసన అప్పట్లో కాస్త లావుగా ఉండటమే. తర్వాత కొన్నాళ్లకు ఉపాసన, రామ్ చరణ్ విడిపోతున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే తర్వాత రామ్ చరణ్ స్వయంగా వివరణ ఇచ్చారు.





# యువీకి 'రెస్ట్'పై గంభీర్ ఇలా..

న్యూఢిల్లీ: వెటరన్ క్రికెటర్ యువరాజ్.. మళ్లీ భారత క్రికెట్ జట్టులో పునరాగమనం చేయడం చాలా కష్టం అంటున్నాడు సహచర ఆటగాడు గౌతం గంభీర్. శ్రీలంకతో పరిమిత ఓవర్ల క్రికెట్ కు యువీని పక్కకు పెట్టిన నేపథ్యంలో గంభీర్ తీవ్రంగా స్పందిం చాడు. యువీని భారత సెలక్టర్లు పక్కకు పెట్టడమే కాకుండా దాన్ని సమర్థించుకోవడాన్ని ఈ సందర్భంగా తప్పుబట్టాడు. ప్రధానంగా యువీకి విశ్రాంతినిచ్చామని చెప్పుకుంటున్న చీఫ్ సెలక్టర్ ఎంఎస్కే ప్రసాద్ పై గంభీర్ విమర్శలు సంధించాడు.

'యువీని పక్కకు పెట్టారు. అంతవరకూ ఓకే. మరి విశ్రాంతి ఇవ్వడమేమిటి. ప్రస్తుతం యువీ వేరే ఏ క్రికెట్ అయినా ఆడుతున్నాడా రెస్ట్ ఇచ్చామని చెప్పడానికి. ఇక్కడ 'రెస్ట్'అనే పదం సరైనది కాదు. అతను జాతీయ జట్టుకు క్రికెట్ ఆడటానికి ఆసక్తిగానే ఉన్నప్పుడు రెస్ట్ అనే పదాన్ని ఎలా వాడతారు. ఒకవేళ యువీని వరల్డ్ కప్ లో చూడాలని సెలక్టర్లు భావించి ఉంటే మరికొన్ని అవకాశాలు అతనికి కచ్చితంగా ఇచ్చేవారు.

ఇప్పుడు తప్పించారు కాబట్టి.. యువీకి తిరిగి చోటు దక్కడం కష్టమే. రీ ఎంట్రీ కోసమే తీవ్రంగా శ్రమిస్తున్న యువీకి రెస్ట్ ఇచ్చామని ఎలా అంటారు 'అని గంభీర్ ప్రశ్నించాడు.

# గ్లాస్గోలో శ్రీకాంత్ శుభారంభం



గ్లాస్గో: స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా ఈ రోజు ప్రారంభమైన ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ శుభారభం చేశాడు. తొలి రౌండ్‌లో సెర్గీ సిరాంత్ (రష్యా)పై కిదాంబి విజయం సాధించాడు. సెర్గీ సిరాంత్‌పై 21-13, 21-12 తేడాతో విజయం సాధించాడు.

# స్మార్ట్ సిటీ హ్యాక్‌థాన్‌లో గీతం విద్యార్థుల ప్రతిభ

## నానో పెయింటింగ్‌తో సౌరశక్తి ఉత్పాదన

సాగర్‌నగర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, హైదరాబాద్‌లోని అమెరికన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం, గర్ల్స్ ఇన్ టెక్ ఫౌండేషన్ సంస్థ, వేవ్ ల్యాబ్స్ మరియు ఎఐసిటిఇ, ఐబిఎమ్ సంస్థ సంయుక్తంగా నగరంలో ఆదివారం నిర్వహించిన స్మార్ట్ సిటి హ్యాక్‌థాన్ లో గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. దాదాపు 450 మంది విద్యార్థులు 49 బృందాలుగా ఏర్పడి పాల్గొన్న ఈ హ్యాక్‌థాన్‌లో ఆకర్షణీయ నగరాలకు సరికొత్త సాంకేతిక ఆలోచనలు అందించే విధంగా యువతకు పోటీలను నిర్వహించాయి. ఇందులో గీతం విశ్వ విద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థినులు డి.విలేఖ, వి.కృష్ణమేఘన, ఎస్.శ్వేత కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థినులు సంతోషి రక్షిత, ఆర్.శివంగి, నుపూర్ బిశ్వాస్‌లు ఒక బృందంగా ఏర్పడి ఈ పోటీలలో పాల్గొన్నారు. గీతం విద్యార్థినులు నానో సోల్ పేరిట నానో మెటీరియల్‌తో తయారైన పెయింట్ లను వివిధ నిర్మాణాలలో, వస్తువులలో ఉపరితలం పై పూయటం ద్వారా సౌరశక్తిని విద్యుత్‌శక్తిగా అవసరాలకు తగిన విధంగా మార్చుకోవచ్చునని నివేదికను సమర్పించారు. ఈ నానో పెయింటింగ్ ద్వారా సౌరశక్తి బ్యాటరీలలో నిల్వ ఉండి అవసరమైనప్పుడు వాడుకోవచ్చునని తద్వారా ప్రజల విద్యుత్ బిల్లులో భారం తగ్గుతుందన్నారు. ఇలా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను నేషనల్ పవర్ గ్రిడ్‌కు అనుసంధానం చేసుకోవచ్చునని తెలియజేశారు. దీనికి సంబంధించి ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను సైతం విద్యార్థినులు ఈ పోటీలలో భాగంగా తయారు చేసి ప్రదర్శించారు. గీతం విద్యార్థినుల ఆలోచనను అత్యుత్తమమైనదిగా న్యాయ నిర్ణేతలు నిర్ణయించి బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఈ పోటీలపై సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్ లో అత్యుత్తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకు గాను కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థిని ఆర్.శివంగి కి నిర్వాహకులు బహుమతి అందజేశారు.



# అమిత్‌షా తమిళనాడు పర్యటన రద్దు



న్యూఢిల్లీ: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా తమిళనాడు పర్యటన వాయిదా పడింది. నేటి నుంచి మూడురోజుల పాటు ఆయన తమిళనాడులో పర్యటించాల్సి ఉంది. అయితే కేంద్ర మంత్రివర్గంలో మార్పులు చేర్పులు ఉన్నాయన్న ప్రచారంతో ఆయన పర్యటన రద్దయినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రానున్న రోజులు అత్యంత ముఖ్యమైనవని, అందువల్ల ఆయన ఢిల్లీలోనే ఉండాల్సిన అవసరం ఉందని, అందువల్లే తమిళనాడు పర్యటన వాయిదా వేసుకున్నారని పేరు చెప్పడానికి ఇష్టపడని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. ఢిల్లీలో సోమవారం పార్టీకి చెందిన ముఖ్యమంత్రుల సమావేశంతోపాటు మరికొన్ని సమావేశాలకు ఆయన హాజరవ్వాల్సిన అవసరం ఉన్నందున తమిళనాడు పర్యటన వాయిదా పడిందని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు సౌందర్‌రాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# చీఫ్ ఆఫ్ ది నేవల్ స్టాఫ్ ఇఎన్‌సి సందర్శన



విశాఖపట్నం: నావికా సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా మూడు రోజుల పర్యటనార్థం తూర్పు నావికాదళానికి చేరుకున్నారు. 22 మరియు 23 తేదీలలో జరుగనున్న తూర్పు నౌకాదళ గోల్డెన్ జూబ్లీ మేరీటైమ్ సదస్సులో ఆయన పాల్గొనున్నారు.

ఈ పర్యటనలో ఆయన సతీమణి నేవీ వైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రీనా లంబా కూడా పాల్గొననున్నారు.

తూర్పు నావికాదళ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ హెచ్‌సిఎస్ బిస్ట్ వారిని ఘనంగా స్వాగతించారు.

# అవుట్‌లుక్ ర్యాంకింగ్‌లో ఏయూకు 20 స్థానం

## రాష్ట్రంలో ప్రథమం .. వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఆంధ్ర విశ్వవిద్యాలయం: అవుట్‌లుక్ మ్యాగ్జయిన్ జాతీయ స్థాయిలో విద్యా సంస్థలకు అందించిన ర్యాకింగ్‌లలో ఏయూకు 20వ స్థానం లభించినట్లు వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు.

ఉన్నత విద్య రంగంలో పనిచేస్తున్న విశ్వవిద్యాలకు సంబంధించిన అవుట్‌లుక్ ద్రిష్టి ర్యాకింగ్‌లను ఇటీవల విడుదల చేసింది.

దీనిలో రాష్ట్రం నుంచి ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరుగైన ర్యాకింగ్‌ను అందుకుంది. జాతీయ స్థాయిలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విభాగంలో 14వ స్థానంలోను, ఏపిలోని విశ్వవిద్యాలయాలలో ప్రథమ స్థానంలో నిలచింది. అకడమిక్స్, స్టూడెంట్ డెవలప్‌మెంట్, ఇనఫ్రాస్ట్రక్చర్ తదితర రంగాలలో వర్సిటీ ప్రగతిని అచనా వేసి ఈ ర్యాంకింగ్‌ను అందించడం జరిగింది.

రాష్ట్రం నుంచి మరో వర్సిటీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 25వ స్థానంలో నిలచింది.

# ఏపీ ప్రభుత్వానికి చిరంజీవి లేఖ



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రాజ్యసభ ఎంపీ, ప్రముఖ సినీనటుడు చిరంజీవి లేఖ రాశారు. తిరుపతి 18వ వార్డులోని స్కావెంజర్స్ కాలనీని ఖాళీ చేయించడాన్ని ప్రశ్నిస్తూ ఆయన లేఖ రాశారు. 70 ఏళ్లుగా నివాసముంటున్న ప్రజల్ని ఖాళీచేయించటం సరికాదంటూ చిరంజీవి తన లేఖలో పేర్కొన్నారు. తిరుపతి నగరం మధ్యలో ఈ కాలనీ ఉండటం ఇష్టం లేకే మున్సిపల్ శాఖ ఈ పని చేస్తోందని ఆయన తన లేఖలో ఆరోపించారు. స్థానికులను ఖాళీ చేయించి ప్రైవేటు వ్యక్తులకు స్థలాన్ని కట్టబెట్టటంపై చిరంజీవి తన లేఖలో ఆక్షేపించారు. తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని చిరంజీవి స్పష్టం చేశారు.

ప్రభుత్వం బలప్రయోగంతో పారిశుద్ధ్యకార్మికుల కుటుం బాలను, యానాది కుటుం బాలను తరలించాలని చూడటం శోచనీయమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.


వస్తువులు మరియు సేవల పన్ను

1 NATION 1 TAX 1 MARKET GST

ఆఖరి తేది కొరకు వేచి ఉండకండి

పన్ను చెల్లింపుదారులారా గమనించండి!




జూలై 2017నకు రాబడుల ఫైలింగ్ గడువు తేది వెసులబాటు కల్పించబడింది. రాబడులు/జిఎస్‌టిఆర్-3బి, జిఎస్‌టిఆర్-1, జిఎస్‌టిఆర్-2 & జిఎస్‌టిఆర్-3, ఫైలింగ్ చేసేందుకు మరియు జూలై, 2017నకు పన్ను చెల్లింపులు చేసేందుకు గడువు తేది క్రింద పేర్కొనబడ్డాయి.

| ఫారం | జూలై, 2017నకు |
|---|---|
| జిఎస్‌టిఆర్-3బి | ఫారం జిఎస్‌టి టిఆర్ఎఎన్-1లో ఈ నెలలో లావాదేవి క్రెడిట్‌ను పొందుట ఆశించని పన్ను చెల్లింపుదారులు:- ● చెల్లింపులకై మరియు రాబడులు ఫైలింగ్ కొరకు గడువు తేది 25 ఆగస్టు, 2017 |
| | ఫారం జిఎస్‌టి టిఆర్ఎఎన్-1లో ఈ నెలలో లావాదేవి క్రెడిట్‌ను పొందుట ఆశించే పన్ను చెల్లింపుదారులు:- ● చెల్లింపులకై గడువు తేది 25 ఆగస్టు, 2017 ● రాబడుల ఫైలింగుకు గడువు తేది 28 ఆగస్టు, 2017 |
| జిఎస్‌టిఆర్-1 | 1-5 సెప్టెంబరు |
| జిఎస్‌టిఆర్-2 | 6-10 సెప్టెంబరు |
| జిఎస్‌టిఆర్-3 | 11-15 సెప్టెంబరు |

ఈ నెలలో లావాదేవీల క్రెడిట్‌ను మీరు పొందేందుకు అవకాశము లేనిచో చింతించకండి. మీరు 30 సెప్టెంబరు, 2017న లేదా అంతకుముందు ఫారం జిఎస్‌టి ట్రాన్-1ను ఫైలు చేసి ఉన్నట్లయితే అవకాశాన్ని మీరు తర్వాత కూడా వినియోగించుకోగలరు. ఎందుచేతనంటే అది మీ ఎలక్ట్రానిక్ లెడ్జర్‌లో క్రెడిట్ అగును.

ఫారం జిఎస్‌టిఆర్-3బి ప్రధానాంశాలు

- ఫారం జిఎస్‌టిఆర్-3బి అందరు సాధారణ నమోదిత పన్ను చెల్లింపుదార్లు ద్వారా తప్పకుండా ఫైలు చేయవల్సి ఉంటుంది.
- వ్యాపారం లేనిచో నిల్ రిటర్న్‌లు ఫైలు చేయాల్సి ఉంటుంది.
- అమ్మకము మరియు కొనుగోలు, లభించు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్(ఐటిసి), చెల్లించాల్సిన పన్ను, మరియు చెల్లించిన పన్నులను గూర్చిన సమాచారము సారాంశపరచవలెను.
- లభించిన మరియు వినియోగించిన అన్ని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్లు ఐటిసి లెడ్జర్‌లో తెలుపవలెను.
- వినియోగించని ఐటిసిను తదుపరి నెలల్లో వినియోగించుకోవచ్చు.
- ఫారం జిఎస్‌టిఆర్-3బిను భర్తీ చేయునపుడు పాక్షికంగా భర్తీ చేసిన ఫారంను జిఎస్‌టిఆర్-3బి బటన్‌ను నొక్కి సేవ్ చేయుట మరువకండి.
- సబ్‌మిట్ చేసిన తర్వాత ఎటువంటి మార్పులకు ఆస్కారం ఉండదు. కాబట్టి సబ్‌మిట్ బటన్ నొక్కే ముందు పూర్తి వివరాలు జాగ్రత్తగా పూరించండి.
- ఫారం జిఎస్‌టి ట్రాన్-1ను సబ్‌మిట్ చేసిన తర్వాత సమగ్ర పన్ను, కేంద్ర పన్ను, రాష్ట్ర పన్ను మరియు సెస్‌ల (ఇది లావాదేవి క్రెడిట్‌ను కూడా కల్గి ఉంటుంది) క్రింద గల బ్యాలెన్స్‌ను చూసేందుకు చెక్ బ్యాలెన్స్ బటన్‌ను నొక్కండి.

ఫారం జిఎస్‌టిఆర్-3బి ఎవరు ఫైలు చేయరాదు?
ఇన్‌పుట్ సర్వీసు డిస్ట్రిబ్యూటర్ (ఐఎస్‌డి), ఒక నాన్-రెసిడెంట్ వ్యక్తి, సోర్స్ వద్ద పన్ను వసూలుదారుడు (టిసిఎస్), సోర్స్ వద్ద పన్ను మినహాయింపుదారుడు, & కంపోజిట్ డీలరులు ఫైలు చేయాల్సిన అవసరం లేదు.

ఏదేని ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా పన్ను చెల్లింపు క్యాష్ లెడ్జర్‌లో ప్రతిబింబించేందుకు సమయం పడుతుంది. క్యాష్ లెడ్జర్‌లో చెల్లింపు ప్రతిబింబించనిదే, రాబడులు ఫైలు చేయలేదు. కావున చెల్లింపులు & రాబడులు ఫైలింగుకై చివరి నిమిషము వరకు వేచి ఉండకండి.

ఏదేని సందేహాలకై దయచేసి సంప్రదించండి: helpdesk@gst.gov.in & ఫోన్ నెం: 0120-4888999

టిఎస్‌టి-ఒక మంచి & సులభ పన్ను

కేంద్ర ఎక్సైజు మరియు సుంకముల మండలి &
రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతముల వాణిజ్య పన్నుల విభాగములు
www.cbec.gov.in, www.cbec-gst.gov.in

davp 15502/13/0188/1718


VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com